విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

బుధవారం 12 ఫిబ్రవరి 2025 8 పేజీలు

కౌలు రైతుకు తీవ్ర కష్టం

- ప్రభుత్వ పథకాలు అందక అధిక వడ్డీలతో కౌలు సేద్యం
- 8 నెలల పాలనలో 97 మంది కౌలు రైతుల ఆత్మహత్యలు
- కౌలు రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమలయ్య

విశాలాంధ్ర-విజయవాడ: అత్యధిక శాతం వ్యవసాయం సాగుచేస్తున్న కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం అందకపోవడంతో తీవ్ర కష్టాలకు గురవుతున్నారని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి పి జమలయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉపాధ్యక్షులు మల్నీడు యల్లమందరావు పేర్కొన్నారు. మంగళవారం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం తహశీల్దార్ కార్యాలయం వద్ద కౌలురైతుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేసి తహశీల్దార్ ఇ.వెంకటేశ్వరరావుకి వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కౌలు రైతులను ఆదుకోవడానికి కౌలుచట్టం తీసుకురావాల్సిన ప్రాధాన్యత గురించి వివరించి, మంత్రి అచ్చెన్నాయుడుకి వినతి పత్రాన్ని పంపించాలని కోరారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో చోటు చేసుకున్న మార్పుల నేపథ్యంలో కౌలురైతులు గణనీయమైన సంఖ్యలో పంటలు పండిస్తున్నారని, కోస్తా ప్రాంతాల్లో 80 నుండి 90 శాతం, రాయలసీమలో 60 శాతం, ఉత్తరాంధ్రలో 70శాతం కౌలు వ్యవసాయం కొనసాగుతోంది. అన్ని పంటల్లోనూ, అన్ని ప్రాంతాల్లోనూ కౌలువ్యవసాయం రోజు రోజుకు -మిగతా 2 లో ...

మారుతివరప్రసాద్‌కు ముప్పాళ్ల పరామర్శ

విశాలాంధ్ర-దాచేపల్లి : గుంటూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీవరప్రసాద్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం విదితమే. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మంగళవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి వైద్యులతో మాట్లాడారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతో పాటు సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, నగర కార్యదర్శి కోటా మాల్యాద్రి, ఏఐవైఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు జంగాల చైతన్య తదితరులు ఉన్నారు.

నారాయణపురంలో మరో వ్యాపారి అదృశ్యం 4

జేఈఈ మెయిన్-2025 ఆలిండియా టాపర్‌గా భాష్యం విద్యార్థిని సాయి మనోజ్ఞ

2

10 నామినేషన్లు తిరస్కరణ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన మంగళవారం జరిగింది. అభ్యర్ధుల సమక్షంలో జిల్లా ఎన్నికల పరిశీలకులు వి.కరుణ, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఈ నామినేషన్ల పరిశీలన చేపట్టారు. 30 మంది అభ్యర్ధుల నామినేషన్లను అంగీకరించారు. పది మంది అభ్యర్ధుల నామినేషన్లను తిరస్కరించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, సహాయ రిటర్నింగ్ అధికారి, డీఆర్వో షేక్ ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి, కలక్టరేట్ ఎన్నికల విభాగ సిబ్బంది, అభ్యర్ధులు పాల్గొన్నారు.

బర్డ్‌ఫ్లూపై అప్రమత్తం

- సరిహద్దు జిల్లాలపై నిఘా పెంచాలి
- అన్ని చెక్ పోస్టుల వద్ద తనిఖీలు
- అనుమానిత చికెన్ షాపుల్లో తనిఖీలు చేయాలి
- శాంపిల్స్ సేకరించి ముందస్తు చర్యలు తీసుకోవాలి : కృష్ణా కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : బర్డ్ ఫ్లూ వ్యాధితో కోళ్లకు, అనంతరం మనుషులకు వైరస్ వచ్చే ప్రమాదం ఉందని, అప్రమత్తంగా ఉండాలని, ఇటీవల తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో జర్డ్‌ఫ్లూతో పాజిటివ్ లక్షణాలు వచ్చాయని, తక్షణమే ఆయాజిల్లాల యంత్రాంగం అన్ని రక్షణ చర్యలు తీసుకుని, ఇతర జిల్లాల నుండి వాహనాల రాకపోకలు లేకుండా చేసి పది కిలోమీటర్ల వరకు సర్వే లెన్స్ చేయాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఈ వ్యాది రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రెవెన్యూ, పోలీస్, పశుసంవర్ధక, రవాణా, వైద్య, ఆరోగ్య శాఖల అధికారులతో -మిగతా 2 లో ...

భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం

24న కలెక్టర్ కార్యాలయల వద్ద నిరసనలు : పుప్పాల సత్యనారాయణ

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారానికి కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ మండిపడ్డారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సోనా రాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పుప్పాల సత్యనారాయణ బుజ్జి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డును ప్రారంభిస్తామని ప్రకటించటం జరిగిందని ఎన్నికలలో గెలిచి అధికారం చేపట్టి 8 మాసములు అయినప్పటికీ ఇంతవరకు సంక్షేమ బోర్డు ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 24వ తేదీ నాడు కలెక్టర్ కార్యాలయాల వద్ద రాష్ట్రవ్యాప్తంగా చేయ తలపెట్టిన నిరసన కార్యక్రమాల్లో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . అంతేకాకుండా ఆంధ్ర రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సమస్యపై జాతీయ కార్మిక సంఘం పిలుపుమేరకు భవన నిర్మాణ సంక్షేమ బోర్డును రాష్ట్రాల పరిధిలో నుండి తొలగించి కేంద్ర ప్రభుత్వమే సంక్షేమ బోర్డును నడిపించే విధమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న 42,000 క్లైములకు -మిగతా 2 లో ...

యువత చేతుల్లోనే.. దేశ భవిష్యత్తు

రహదారి భద్రత అందరి బాధ్యత : కలెక్టర్ డాక్టర్ జీ.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తూచా తప్పక పాటించి భద్రమైన సమాజం దిశగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.లక్ష్మీశ పిలుపునిచ్చారు. జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర ఇతర అధికారులతో కలిసి రహదారి భద్రత వాకథాన్‌ను జెండా ఊపి -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

కౌలు రైతుకు తీవ్ర కష్టం

విస్తరిస్తున్నదన్నారు. మన రాష్ట్రంలో వ్యవసాయమంటే కౌలువ్యవసాయమే అనేది స్పష్టమవుతుందన్నారు. వాణిజ్య పంటలు, ఆహార పంటలు, అపరాలు, ఉద్యాన, కూరగాయలు తదితర పంటలు పండిస్తున్న కౌలురైతులకు మాత్రం ప్రభుత్వం నుండి ఎటువంటి పథకాలు, బ్యాంక్ రుణాలు ఏమి అదంటంలేదని, కనీసం కౌలు గుర్తింపు కార్డులు కావాలన్నా భూయజమాని సంతకం ఉండాలని ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కుల చట్టం 2019లో నిబంధనలు ఉండడంతో భూ యజమానులు ఎవ్వరూ సంతకం పెట్టడానికి ముందుకు రావడంలేదని దీంతో కౌలు రైతులు గుర్తింపు కార్డులు పొందలేకపోయారని కొంతమంది భూ యజమానులు తమ కుటుంబ సభ్యులకి, తమ చెప్పుచేతల్లో ఉన్న వారికి, బినామీదారులకు గుర్తింపు కార్డులు ఇప్పించ్చుకుంటున్నారన్నారు. ఇటువంటి పరిస్థితిల్లో వడ్డీ వ్యాపారస్తుల కనుసన్నల్లోనే కౌలు సేద్యం జరుగుతున్నదని, పండించిన పంటలు కూడా మద్దతు ధరలు దక్కకపోవడంతో సాగుభారాలు పెరిగి అప్పుల్లో కూరుకుపోయి తీర్చే మార్గంలేక కౌలురైతులు అతి చిన్న వయస్సులోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఈ ఎనిమిది నెలల కాలంలో 97 మంది పైగా రైతాంగం ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇందులో 70 నుంచి 80 శాతం కౌలు రైతులేనన్నారు. వ్యవసాయ సంక్షోభం నుండి కౌలు రైతులను రక్షించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, అందుచేత కౌలు రైతులు సంరక్షణకు సమగ్రమైన కౌలు చట్టం అవసరమని చెప్పారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బుడ్డి రమేష్ ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా నాయకులు చెరుకూరి సుబ్బారావు రైతు సంఘాల సమైఖ్యా జిల్లా నాయకులు చెరుకూరి వేణుగోపాల్ రైతు సంఘం నాయకులు పత్రి హరికృష్ణ,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు

భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం

నిధులు మంజూరు చేయాలని 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు 6000 పెన్షన్ మంజూరు తదితర డిమాండ్ల సాధన కోసం మార్చి 28వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని ఏఐటీయుసి కార్మిక సంఘాల కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, నగర డిప్యూటీ కార్యదర్శి చెల్ల వెంకటరమణ, నగర సహాయ కార్యదర్శి చీర్ల రామస్వామి, రెడపొంగు దేవదాసు, తదితరులు పాల్గొన్నారు

బర్డ్స్‌ఫ్లూపై అప్రమత్తం

మంగళవారం కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన పొరుగు జిల్లాల్లో బర్డ్స్‌ఫ్లూ వ్యాది ఉంది కాబట్టి ఆ జిల్లాల నుండి కోళ్లు, గుడ్లు రాకుండా గట్టి నిఘా ఉంచాలని, వ్యాపారస్తులు కూడా తక్కువ ధరకు పక్క జిల్లాల నుండి తీసుకువచ్చి అమ్మకాలు నిర్వహిస్తారని, ఆ జిల్లాల నుండి వచ్చే గుడ్లు, కోళ్లు, మాంసం ఉత్పత్తులను పర్యవేక్షణ చేయాలని, ప్రస్తుతం మన వద్ద ఉన్న కోళ్లకు ఎటువంటి ఇబ్బంది లేదని, వాటిని ఎక్కువ బాయిల్ చేసి తినడం మంచిదన్నారు. గ్రామాల్లో ఫ్లూ లక్షణాలు ఎవరికైనా ఉంటే వారి శాంపిల్స్ తీసి పరీక్షించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఎక్కడైనా పక్షులు చనిపోతే వాటిని పూర్తిగా శానిటేషన్ చేయాలని, చనిపోయిన వాటి సమాచారాన్ని స్థానికంగా ఉండే పశు సంవర్ధక శాఖ అధికారులకు అందించాలని ఆదేశించారు. బర్డ్స్ ఫ్లూ వ్యాదిని ప్రతి ఒక్కరూ సిరియస్‌గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వ్యాది ప్రబలకుండా తీసుకుంటున్న జాగ్రత్త చర్యలపై పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ నరసింహులు వివరించారు.

యువత చేతుల్లోనే.. దేశ భవిష్యత్తు

ప్రారంభించారు. ఈ వాక్‌దాన్ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు సాగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సాకారానికి రహదారి భద్రత కూడా అత్యంత ముఖ్యమని, యువతతో పాటు ప్రతొక్కరూ రహదారులను బాద్యతాయుతంగా ఉపయోగించుకోవాల్సి ఉందన్నారు. గతేడాది జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల 400 మందికిపైగా మరణించారంటే ప్రతొక్కరూ రహదారి భద్రతపై లోచించాలన్నారు. లైసెన్సు, హెల్మెట్ లేకుండా ప్రయాణించటం సరికాదని మన భద్రత కోసమే వాటిని తప్పనిసరిగా ఉపయోగించాలనే విషయాన్ని గుర్తించాలన్నారు. నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపితే ఒక నుంచి సహించేదిలేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. రహదారి భద్రత దిశగా చేపడుతున్న కార్యక్రమాల్లో బాగమవుతున్న వివిధ శాఖల అధికారులు, ఎన్‌జీవోలు, ప్రైవేట్ సంస్థలకు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ ఇంటి నుంచి ఎంత భద్రంగా బయటికి వచ్చామో అంతే భద్రంగా ఇంటికి తిరిగివెళ్లి, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలంటే ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలని తెలిపారు. రహదారి భద్రతకు ఇంజనీరింగ్ పరంగా పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డీటీసీ మోహన్ మాట్లాడుతూ ప్రమాదం జరిగి బాదపడేకంటే జరక్కముందే జాగ్రత్త పడటం అత్యుత్తమమని, రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా ర్యాలీలు, అవాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ నేతలు శివారెడ్డి, విద్యాసాగర్, రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు ఎం.రాజాబాబు, డీఎంహెచ్‌వో డా.సుహాసిని, జిల్లా ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ డా.రమేష్, ఆర్టీవోలు ప్రవీణ్, వెంకటేశ్వరరావు, బ్రేక్ ఇనస్పెక్టర్లు ఉదయ శివప్రసాద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం సామాజిక బాధ్యత

విశాలాంధ్ర-చిలకలూరిపేట: చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామానికి చెందిన షేక్ అజీ మునిసా అనే మహిళ గత కొంతకాలంగా బాధపడుతుంది. ఈ క్రమంలో మంగళ వారం నరసరావుపేటకు చెందిన వైద్యులు ఆమెకు ఆపరేషన్ చేయాలని రక్తం అవసరం అని కుటుంబ సభ్యులకు తెలిపారు. పల్నాడు జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు, నాయకులు జెట్టి దిలీప్ ముందుకు వచ్చి చిలకలూరిపేట బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యత కూడా కలిగి ఉండాలని తెలిపారు. రక్తదానం చేసిన నాగేశ్వరరావు, జెట్టి దిలీప్ లను ఏఐఎస్ఎఫ్ నాయకులు మెగావత్ సాయి నాయక్, పలువురు విద్యార్థి సంఘం నాయకులు, ప్రజాసంఘాల నేతలు అభినందించారు.

జేఈఈ మెయిన్-2025 ఆలిండియా టాపర్‌గా భాష్యం విద్యార్థి సాయి మనోజ్ఞ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జేఈఈ మెయిన్-2025 జనవరి ఫలితాలలో భాష్యం ఐఐటి జేఈఈ అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించారని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ఎ) మంగళవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్-2025 సెషన్-1 ఫలితాలలో భాష్యం విద్యార్థి గుత్తికొండ సాయిమనోజ్ఞ 100 పర్సంటైల్‌తో ఆలిండియా ఓపెన్ కేటగిరీలో టాపర్‌గా నిలవడంతో పాటు తెలుగు రాష్ట్రాల నుండి 100 పర్సంటైల్ సాధించిన ఏకైక తెలుగు విద్యార్థిగా చరిత్ర సృష్టించిందన్నారు. ఛైర్మన్ రామకృష్ణ, వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్‌రామ్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో భాష్యం ఐఐటి ఫౌండేషన్ అకాడమీ ప్రోగ్రామర్ ఆనంద్, సాయిమనోజ్ఞ తల్లిదండ్రులు కిషోర్ చౌదరి, పద్మజ పాల్గొన్నారు.

స్టెమి ఇంజక్షన్ గుండెకు భరోసా

విశాలాంధ్ర-పెదకూరపాడు: స్టెమి ఇంజక్షన్ గుండెపోటుకు భరోసా ఇస్తుందని పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం.విద్య అన్నారు. మాట్లాడుతూ పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలకు గుండెపోటు రావడానికి గల కారణాలు గురించి మంగళవారం ఆమె అవగాహన కల్పించారు. గుండెపోటు లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి, వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. ప్రభుత్వం రూ.45 పేలు విలువ గల ఇంజక్షన్ వేస్తుందన్నారు. తదుపరి చికిత్స నిమిత్తం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలిస్తామన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు భరత్, రమేష్, జాన్ కోస్, వెంకటేశ్వరావు, సిబ్బంది మరియమ్మ, కమల, ఫార్మసిస్ట్ లక్ష్మి, పెదకూరపాడు మూడు సచివాలయాల ఏఎన్ఎంలు రాణి, వరమ్మ, అనూష తదితరులు పాల్గొన్నారు.

పోరాటం ఫలితంగా రీసర్వే

విశాలాంధ్ర-బొల్లాపల్లి : తన పొలంలో కొలతల్లో జరిగిన లోపాలను గుర్తించి న్యాయం చేయాలని కొంతకాలంగా చేస్తున్న పోరాటానికి ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు స్పందించి న్యాయం చేశారు. బ్రాహ్మణపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 256-బి1లో యాదాల వెంకటేశ్వరరావుకు 45 సెంట్లు భూమి ఉంది. అయితే రీ సర్వేలో కేవలం 40 మాత్రమే ఉన్నట్లు అధికారులు నమోదు చేశారు. ఈ మేరకు ఆన్‌లైన్‌లో కూడా ఎక్కించారు. అయితే తనకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని బాధితుడు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. తదుపరి బాధితుడు వెంకటేశ్వరరావు పీడీఎం, ప్రజాసంఘాలను ఆశ్రయించాడు. ఈ మేరకు స్పందించిన రెవిన్యూ అధికారులు మంగళవారం క్షేత్రస్థాయిలోకి వెళ్లి సర్వే నిర్వహించారు. అనంతరం అధికారులు లోపాలను సరిచేసి బాధితుడికి 45 సెంట్లు ఎక్కువగా హద్దులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి సర్వేయర్ శివారెడ్డి, వీఆర్వో వేణుగోపాల్ పాల్గొన్నారు.

నేటి నుంచి సెప్టిక్, భూగర్భ డ్రైనేజీ కార్మికులు పేర్లు నమోదు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ నెల 12 నుంచి 14వ తేదీలోపు నమస్తే పథకంలో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని సెప్టిక్ ట్యాంక్, భూగర్భ డ్రైనేజి కార్మికులు తప్పనిసరిగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని, తద్వారా ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అందించడానికి వీలు కల్గుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నమస్తే ప్రొఫైలింగ్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నామని, వివరాలకు 9505378036(ఎస్ఎస్ టీం)ను సంప్రదించవచ్చన్నారు. నిర్దేశిత అనుమతులు, పర్యవేక్షణ లేకుండా భూగర్భ డ్రైనేజీలోకి ప్రవేశించడానికి శిక్షణ లేని వ్యక్తులను నియమించడం చట్ట విరుద్ధమని, అటువంటి కార్మికులను నియమించుకున్న వ్యక్తి లేదా సంస్థపైన భారీ జరిమానా విధించబడునని స్పష్టం చేశారు.

'పొలం పిలుస్తోంది' రైతులకు శిక్షణ : ఏఓ

విశాలాంధ్ర-నూజెండ్ల: సాగు భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా అందుబాటులోకి తీసుకున్నట్లు ఏఓ సుగుణ బేగం తెలిపారు. మండలంలోని ములకలూరు, తలార్లపల్లి గ్రామాలల్లో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు వి.రేవంత్, కృష్ణా రెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైతిక విలువలు పెంచుకోవాలి

విశాలాంధ్ర-రెంటచింతల: విద్యార్థులు విద్యతో పాటు నైతిక, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించుకోవాలని మాచర్ల రామకృష్ణ సేవాసమితి అధ్యక్షుడు మెట్టు గోవింద రెడ్డి అన్నారు. రామకృష్ణ మిషన్ స్థాపించి 125 ఏళ్లు గడిచిన సందర్భంగా మంగళవారం తుమ్మతోట జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొనారు. స్వామి వివేకానంద సాహిత్యంపై జరిగిన జాగృతి పోటీలలో విజేతలైన చిన్నారులకు ప్రోత్సాహకాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శౌరెడ్డి, విశ్రాంత ఎంఈఓ వెంకటేశ్వరరావు, ప్రసాద్, రామయ్య, కిషోర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జీజీహెచ్ కార్డియాలజీ విభాగంలో అరుదైన చికిత్స

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు, కృష్ణా జిల్లాల వాసులు కుమారి, ప్రభావతి అనే ఇద్దరు మహిళలు గుండె నొప్పితో గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రికి (జీజీహెచ్)చికిత్స నిమిత్తం వచ్చారు. దీంతో జీజీహెచ్ గుండె వైద్య విభాగం డాక్టర్లు వారికి గుండె నాళాలలో కాల్షియం ఏర్పడి రక్తనాళాలు మూసుకు పోయాయని, దాంతో జీజీహెచ్‌లోని కార్డియాలజీ విభాగం వారు దానిని త్వరితగతిన గుర్తించి ఇంట్రా వ్యాస్కులర్ అల్ట్రా సౌండ్ పద్ధతి ఉపయోగించి కాల్షియం గడ్డలను ముక్కలు చేసి రక్త నాళాలను శుభ్రం చేసి రక్త ప్రసరణ జరిగే విధంగా చేసి రోగుల ప్రాణాలు కాపాడారు. ఇలాంటి వైద్యం ప్రైవేట్ ఆసుపత్రిలో చేస్తే షుమారు 3.5 లక్షలు ఖర్చవుతుందని, అలాంటి వైద్యాన్ని ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా జీజీహెచ్‌లో చేశారు. అనంతరం కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ నతాని శ్రీకాంత్ మాట్లాడుతూ ఇలాంటి అధునాతన పద్ధతిని వినియోగించి వైద్యం చెయ్యడం గుంటూరు జీజీహెచ్‌లో ఇదే మొదటిసారని పేర్కొన్నారు. తమకు వైద్యం అందించిన కార్డియాలజీ విభాగం డాక్టర్లకు పేషంట్లు కుమారి, ప్రభావతిలు కృతజ్ఞతలు తెలిపారు.

యూకో బ్యాంక్

గుంటూరు మెయిన్ బ్రాంచి (0223), 9/1, అరండల్‌పేట, గుంటూరు-522002. ఫోన్ : 0863-2241789. E-mail: guntur@ucobank.co.in

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ వారికి

దిగువ పేర్కొన్న వ్యక్తులు ఈ దిగువ ఉదహరించిన ఆస్తులను తనఖాఉంచి మా బ్రాంచి నుండి ఋణ సౌకర్యాలను పొందియున్నారు. సదరు ఋణఖాతాలలో దిగువ పేర్కొన్న మొత్తములు మరియు సదరు మొత్తములపై కాంట్రాక్చువల్ రేటుప్రకారం భవిష్య వడ్డీ ఈ దిగువ వివరించిన తేది నుండి + ఇతర ఖర్చులు మరియు బ్యాంకు ఛార్జీలతో సహా బకాయి ఉన్నవి. ఈ దిగువ ఉదహరించిన ఋణగ్రహీతలు వారు మా బ్యాంకుకు బకాయిలు ఉన్న మొత్తములకు ఈ దిగువ పేర్కొన్న ఆస్తులను తనఖా పెట్టినారు.

దరఖాస్తుదారు : శ్రీ మిట్టపల్లి రమేష్‌బాబు, డి.నెం.4-19-94/1, 6వ లైను, వికాస్ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006, సహ దరఖాస్తుదారులు : **1) శ్రీ అమిరినేని నరేష్,** డి.నెం.16-9-481, ఫ్లాట్ నెం.504, లక్ష్మీ నివాసం, 10వ లైను, వికాస్ నగర్, గుంటూరు-522006, **2) శ్రీమతి అమిరినేని లక్ష్మీ ప్రియాంక,** డి.నెం.16-9-481, ఫ్లాట్ నెం.504, లక్ష్మీ నివాసం, 10వ లైను, వికాస్ నగర్, గుంటూరు-522006, **హామీదారురాలు : కుమారి మిట్టపల్లి లక్ష్మీ సుస్మిత,** డి.నెం. 4-19-94/1, 6వ లైను, వికాస్ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006.

బకాయి మొత్తం : **ది.28-01-2025 నాటికి రూ.6,18,40,750.56 పై. (అక్షరాలా ఆరు కోట్ల పద్దెనిమిది లక్షల నలభై వేల ఏడు వందల యాభై రూపాయలు మరియు యాభైఆరు పైసలు మాత్రమే) (ది.31-12-2024 వరకు వడ్డీ లెక్కించబడినది)** జమకూడు వడ్డీ మరియు భవిష్యవడ్డీ, ఇతర ఖర్చులు, ఛార్జీలు మొ॥.

బ్యాంకుకు తనఖావుంచబడిన స్థిరాస్తుల వివరములు :

ఆస్తి షెడ్యూలు : గుంటూరు యస్.ఆర్.ఓ లోని ది.01-02-2014 నాటి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.979/2014 ప్రకారం ది.01-02-2014న రిజిస్టర్ కాబడిన శ్రీ మిట్టపల్లి హరిబాబు, తండ్రి : పాండురంగారావుకు చెందినది దీనిని శ్రీ మిట్టపల్లి రమేష్‌బాబు, తండ్రి : మిట్టపల్లి పాండురంగారావు మరియు మిట్టపల్లి సువర్ణ, భర్త : మిట్టపల్లి రమేష్ పేరున గల ఆస్తి.

గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ లోని గుంటూరు, బ్రాడీపేట, అసెస్‌మెంట్ నెం.9480, టి.నెం.67 & 68 మరియు ప్లాట్ నెం.24, పాత వార్డు నెం.02, కొత్త వార్డు నెం.03, బ్లాక్ నెం.2, డోరు నెం.5-93-39 నందు 536 చ॥గ॥లు లేదా 490-11 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలము అందులోని ఆర్.సి.సి. రూఫ్ బహుళ అంతస్థుల భవనమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** వి. నాగ శివకు చెందిన ప్లాట్ నెం.39 స్థలము హద్దు 46 అ॥; **దక్షిణం :** బి. మంజులకు చెందిన ప్లాట్ నెం.25 స్థలము హద్దు 105 అ॥; **పడమర :** మునిసిపల్ రోడ్డు హద్దు 46 అ॥; **ఉత్తరం :** కె. నిర్మల్ కుమార్ ప్రసాద్‌కు చెందిన ఆస్తి హద్దు 105 అ॥.

మీకు బ్యాంకువారు మంజూరు చేసిన ఋణసౌకర్యం నిమిత్తం పైన ఉదహరించిన స్థిరాస్తులను తనఖా ఉంచినారు. పైన పేర్కొనబడిన చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులను బ్యాంకుచే మీకు మరియు హామీదారులకు జారీచేయబడినవి. బ్యాంకు వారు జారీచేసిన షరతులు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున ఖాతా క్రమము తప్పి ఆర్.బి.ఐ మార్గదర్శకాల ప్రకారం ది.29-01-2025 న ఎన్.పి.ఎ గా వర్గీకరించబడినది. సదరు పైన తెలిపిన ఋణమొత్తము మరియు ఒప్పందపరమైన వడ్డీ ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 60 దినములలో తిరిగి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరడమైనది. లేనియెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూరిటీ SARFAESI చట్టం, 2002లోని నిబంధనలు అమలు చేసేందుకు, తదుపరి చర్యలు చేపట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అగు దిగువ సంతకందారునకు అధికారం కలదు. ఉద్దేశించబడిన చట్టంలో మరియు లేదా అమలులో ఉన్న ఏ ఇతర చట్టం క్రింద మాకు లభించే ఏ ఇతర హక్కులకు భంగం కలుగకుండా ఇవి జారీచేయడమైనది.

తేది : 10-02-2025, ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్, గుంటూరు మెయిన్ బ్రాంచి, గుంటూరు.

కుక్కల దాడిలో జింక పిల్ల మృతి

విశాలాంధ్ర-దాచేపల్లి: తంగెడ గ్రామంలో కుక్కలు దాడి చేయడంతో ఓ జింక పిల్ల మృతి చెందిన ఘటన మంగళవారం తెల్లవారుజామున జరిగింది. సమీపంలోని అటవీ ప్రాంతం నుంచి ఈ జింక పిల్ల తప్పిపోయి ఊర్లోకి వచ్చింది. గ్రామ సచివాలయం కూడలి ప్రాంతంలో ఉన్న ఈ జింక పిల్లపై వీధి కుక్కలు మూకుమ్మడిగా దాడి చేయడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. తెల్లారిన తర్వాత స్థానికులు చూసి అటవీ, వెటర్నరీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. దాంతో ఆ రెండు శాఖల అధికారులు, ఉద్యోగులు వెళ్ళి జింక పిల్ల మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం వెటర్నరీ డాక్టర్ చెన్నయ్య పంచనామా చేశారు. ఆ తర్వాత అటవీ ప్రాంతానికి తరలించినట్లు గ్రామ కార్యదర్శి కంచర్ల సంగీతరావు తెలిపారు.

పుదుచ్చెరి సీఎంకు జాస్తి ఆహ్వానం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పుదుచ్చేరి ముఖ్యమంత్రి అధికారిక కార్యాలయంలో సీఎం ఎన్.రంగసామిని అఖిల భారత పంచాయితీ పరిషత్ (న్యూఢిల్లీ)జాతీయ ఉపాధ్యక్షులు, అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ జాస్తి వీరాంజనేయులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతిని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు కష్టపడుతున్నారని, అమరావతిని సందర్శించి అక్కడున్న బౌద్ధ శిల్ప సంపద, అమరలింగేశ్వరస్వామి దేవాలయం, ప్రపంచంలోనే అద్భుతంగా తీర్చిదిద్దిన వేద వ్యాస మహర్షి దేవాలయం, గౌతం బుద్ధులు, వారి ధాతువులు, అమరావతి మహాచైత్యం, కేంద్రపు రావస్తు శాఖ మ్యూజియంలను పరిశీలించాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రంగస్వామికి విజ్ఞప్తి చేశారు. స్పందించిన సీఎం రంగస్వామి తప్పకుండా ఆంధ్రప్రదేశ్‌కు వస్తానన్నారు.

డాక్టర్ విజయకు 'పాల్ డడ్లీవైట్ ఇంటర్నేషనల్ స్కాలర్' అవార్డు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : లాస్ ఏంజెల్స్‌లో ఈ నెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇంటర్నేషనల్ స్ట్రోక్ కాన్ఫరెన్స్(ఐఎస్‌సీ-2025)జరిగాయి. ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ (ఏఎస్ఏ), అమెరికన్ స్ట్రోక్ అసోసియేషన్ (ఏఎస్ఏ) సంయుక్తంగా నిర్వహించిన ఈ కాన్ఫరెన్స్‌లో ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ (ఐఎస్ఏ) ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ పి. విజయ 'భారతదేశంలో స్ట్రోక్ సేవల పురోగతి-నాణ్యమైన చికిత్స, ఉత్తమ పద్ధతులు-కొత్త విధానాలు' అనే అంశంపై మాట్లాడారు. అలాగే భారతదేశంలో ప్రామాణిక స్ట్రోక్ సంరక్షణ విధానాలు-అక్రెడిటేషన్ ప్రక్రియలు-పక్షవాత పేషంట్లకు ఎలాంటి మెరుగైన ఫలితాలను సాధించగలమోనన్న విషయాలను డాక్టర్ విజయ వివరించారు. అదేవిధంగా అంతర్జాతీయ సహకారంతో అక్యూట్ స్ట్రోక్ మేనేజ్‌మెంట్‌పై పంపిన ఒరిజినల్ పరిశోధనా పత్రానికి ఐఎస్‌సీ-2025లో అత్యధిక స్థాయి ర్యాంకు గుర్తింపు పొంది ప్రతిష్టాత్మకమైన పాల్ డడ్లీ వైట్ ఇంటర్నేషనల్ స్కాలర్ అవార్డును డాక్టర్ విజయ పొందారు. 'పేషంట్ హాస్పిటల్‌కు రాకముందే కొన్ని ప్రత్యేకమైన రక్త పరీక్షలు (బయోమార్కర్ల) ద్వారా పక్షవాతాన్ని నిర్ధారించే ప్రత్యేక ప్రక్రియను కనుగొన్నారు. అంబులెన్స్‌లోనే సిటీ స్కాన్/ఎంఆర్ఐ స్కాన్ చేయడం ద్వారా పేషెంట్‌ను ఆసుపత్రికి తరలించే లోపే క్లాట్ బస్టింగ్ మందులను ఇవ్వగలిగే విధానాలను గురించి కూడా ఈ కాన్ఫరెన్స్‌లో చర్చించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)సహాయంతో పక్షవాతంను తక్కువ సమయంలో నిర్ధారణ చేసి, నిర్దుష్టమైన చికిత్స అందించే అవకాశాలు గురించి..స్త్రీలలో హార్మోన్ మార్పుల ప్రభావం మూలంగా వచ్చే ప్రత్యేకమైన పక్షవాతాల గురించి..పిల్లలో వచ్చే పక్షవాతాలు గల కారణాలను డాక్టర్ విజయ ఈ కాన్ఫరెన్స్‌లో విశ్లేషించారు.

కోటప్పకొండ తిరునాళ్లను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఈ నెల 26వ తేదీన కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో జరిగే తిరుణాల మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. కోటప్పకొండ తిరుణాలను పురస్కరించుకొని కొండపై మంగళవారం డాక్టర్ అరవింద్ బాబు స్వయంగా చెత్తాచెదారాన్ని తొలగించే కార్యక్రమం చేపట్టారు. కోటప్పకొండ ఘాట్ రోడ్డు లోని జింకల పార్కు, కాళింది మడుగు, జూ పార్కు, పిల్లల రాజ్యం పార్కులలో ఎమ్మెల్యే పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల స్ఫూర్తితో కోటప్పకొండ పై తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. కోటప్పకొండ తిరుణాలను రాష్ట్ర పండుగ గుర్తించి 30 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అన్నారు. తిరుణాల విజయవంతానికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చోరీ కేసుల్లో ఇద్దరి అరెస్టు

విశాలాంధ్ర-తాడేపల్లి : రెండు చోరీ కేసుల్లో ఇద్దరిని తాడేపల్లి పోలీసులు అరెస్ట్ చేసి మంగళవారం కోర్టుకు హాజరు పరిచారు. నార్త్ జోన్ డీఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ తాడేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో 2 చోరీల విషయంలో ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు తాడేపల్లి పోలీస్‌స్టేషన్ సీఐ కళ్యాణ్‌రాజు, ఎస్ఐలు, సిబ్బంది పనిచేసి రెండు కేసులకు సంబంధించి ఇద్దరిని అరెస్ట్ చేశారని, ఉండవల్లి సెంటర్‌లో శిల్ప అనే ఉపాధ్యాయురాలు సంక్రాంతికి కైకలూరు వెళ్లి, వచ్చేసరికి వస్తువులన్నీ చిందరవందరగా ఉండడంతో చోరీ చేశారని ఫిర్యాదు చేశారని అన్నారు. ఈ నెల 3వ తేదీన బ్యాంకులో పనిచేస్తున్న మల్లికార్జునరావు ఉద్యోగ నిమిత్తం ఊరు వెళ్లిగా వారి ఇంట్లో చోరీకి పాల్పడ్డారని, రెండు చోట్ల వేలిముద్రలు సేకరించి విచారణ చేపట్టామన్నారు. కేఎల్ రావు కాలనీకి చెందిన చల్లా నాగరాజు అని నిర్ధారించామని, అతడ్ని విచారించగా బోరా దుర్గారెడ్డితో కలసి ఈ చోరీకి పాల్పడ్డట్లు తెలిపాడని, శిల్ప ఇచ్చిన ఫిర్యాదు మీద వీరిని విచారించగా ఆమె ఇచ్చిన ఫిర్యాదుకు వీరు చోరీ చేసిన దానికి వ్యత్యాసం ఉంటే వారిని విచారించగా 223 గ్రాములు మాత్రమే బంగారం చోరీ చేసినట్లు తెలిపారని, కుంచనపల్లిలో 29 గ్రాములు, రూ.60 వేల నగదు చోరీ చేశారని, ఈ మొత్తాన్ని ఈ కేసుల్లో ఉండవల్లికి చెందిన శిల్ప ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం 145 గ్రాముల బంగారం, 1 యాపిల్ ఫోన్, ఒక బుల్లెట్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసుల్లో 15 మందిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచామని తెలిపారు. తాడేపల్లి సీఐ కళ్యాణ్ రాజు, ఎస్ఐలు శ్రీనివాసరావు, ఖాజావలి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్టీయూ పట్టణ పూర్వ అధ్యక్షుడు మున్నంగి శరాబంది రావు మృతి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మున్నంగి శరాబంది రావు (78) పట్టణంలోని నెహ్రూనగర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంగా పనిచేసి 2006లో విరమణ చేశారు. మంగళవారం సాయంత్రం గాంధీపేటలోని ఆయన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. ఆయన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం చిలకలూరిపేట పట్టణ అధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా జిల్లా కౌన్సిలర్‌గా పని చేశారు. ఆయన మృతదేహాన్ని ఎస్టీయూ నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు. చిలకలూరిపేటలోని మున్సిపల్ టీచర్ల సమస్యలు, జీతభత్యాలు విషయాల్లో విశేష సేవ చేశారని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు.శ్రీనివాసరావు, చిలకలూరిపేట పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వడ్డాన జయప్రకాష్, జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, ఎంసిహెచ్ వెంకటస్వామి, కే ఏడుకొండలు, పి సాగర్ బాబు, ఐ అంకమ్మరావు, ఉసా సుబ్బారావు, యం కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌లో గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర-మంగళగిరి : ఏ తల్లీ జన్మనిస్తూ మరణించకూడదు, ఏ బిడ్డ జన్మిస్తూ మరణించకూడదు అనే నిదానంతో ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌లో భాగంగా ప్రతి నెల 9, 10, 11 తేదీలలో నగరపాలక సంస్థ పరిధి మంగళగిరిలో మంగళవారం రాజీవ్ గృహకల్ప, టిడ్కో సముదాయాల వద్ద ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మార్కండేయ కాలనీ యూపీహెచ్‌సీలో గర్భిణీ స్త్రీలకు యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్, సిబ్బందితో కలిసి పలు వైద్య సేవలు అందించారు. పీఎంఎస్ఎంఏ కార్యక్రమంలో తమ యూపీహెచ్‌సీలో నిర్వహించనున్న వివిధ వైద్య సేవల గురించి, అలానే గర్భవతిగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మందులు, పౌష్టికాహారం తదితర అంశాలపై గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మార్కండేయ కాలనీ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ మాట్లాడుతూ గర్భవతులకు ఎత్తు, బరువు, బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ యూరిన్ మొదలకు పరీక్షలు చేసి వారికి ఐరన్ టాబ్లెట్లు, 180 క్యాల్షియం, 360 కాల్షియం టాబ్లెట్లు, మల్టీ విటమిన్ టాబ్లెట్లు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశలు, ఏఎన్ఎంలు యూపీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'శ్రీ' హాస్పిటల్‌తో ఎస్ఆర్ఎం వర్సిటీ ఎంఓయూ

విశాలాంధ్ర-మంగళగిరి : గుంటూరు నగరంలో ఉన్న శమిష్టా హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్(శ్రీ) ఆసుపత్రి యాజమాన్యంతో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మంగళవారం అవగాహన ఒప్పందం(ఎంవోయూ) కుదుర్చుకుంది. బయోలాజికల్ రీసెర్చ్, వ్యాధి నిరోధక పరీక్షల నిర్వహలు, క్లినికల్ ఫేజ్ థెరపీ, లేబరేటరీ సదుపాయాల కల్పన, వర్క్ షాప్ నిర్వహణతో పాటు అకాడమిక్ అండ్ రీసెర్చ్ కొలాబరేషన్ అభివృద్ధి వంటి అంశాలపై రెండు సంస్థల మధ్య సమగ్రమైన ఒప్పందం కుదరినట్లు శ్రీ హాస్పిటల్‌కు చెందిన ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ప్రేమ్ కుమార్, డాక్టర్ కల్యాణ్ చక్రవర్తిలు ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేశారు. రెండు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందం వల్ల బయోలాజికల్ రీసెర్చ్ అభివృద్ధి జరుగుతుందని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సుదర్శన్ గోవిందరాజన్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో శ్రీ హాస్పిటల్ డాక్టర్ సందీప్, డాక్టర్ రవితేజ, డాక్టర్ వరుణ్ డాక్టర్ రామకృష్ణలతో పాటు వర్సిటీకి చెందిన డీన్ డాక్టర్ సీవీ టామి, ప్రొఫెసర్ రంజిత్ థాపా(రీసెర్చ్), డాక్టర్ జయశీలన్, డాక్టర్ అనిల్ కె.సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I **KONGALA THULASI RATHNAM** (OldName) **W/o Srinivasa Rao,** resident of kanamarlapudi savalyapuram mandal, Guntur dist pin 522646, AP. I have changed my name as **KONGALA TULASI RATHNAM** (New Name) **W/o Srinivasa Rao,** Here after my name is known as **KONGALA TULASI RATHNAM (New Name) W/o Srinivasa Rao**

దస్తావేజులు పోయినవి

పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం శావల్యాపురం గ్రామానికి చెందిన **పోసాని కోటేశ్వరమ్మ భర్త బ్రహ్మయ్య** వయసు 60 సంవత్సరాలు గారికి చెందిన వినుకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ అయిన **డాక్యుమెంట్ నెం 12792/2023** గల ఒరిజినల్ రిజిస్టర్ దస్తావేజులు ఇంటి నుండి జిరాక్స్ తీయించుటకు వస్తుండగా మార్గ మధ్యంలో ఎక్కడో పోయినవి. ఏంత వెతికను మాకు దొరకలేదు. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది ఫోన్ నెంబర్ కు తెలుపగలరు. **ఫోన్ నంబర్ : 9010846574**

CHANGE OF NAME

I, **JETTI VEERAIAH** am father of **JETTI AJAY** (Minor Son) previously called as **JETTI ABRAHAM** (Old Name), Resident of Door No:11-681, Mother Theressa Colony, Gorantla, Guntur - 522034, Guntur District, Andhra Pradesh. I have changed my son's name as **JETTI AJAY** (New Name). Hereafter he will be called as **JETTI AJAY** (New Name).

CHANGE OF NAME

I, **BOYAPATI VENKATESWARA RAO (Old Name) S/o. SRIRAMAIAH** 5-10, K.M Agraharam, Narasaraopet Mandal, Palnadu District. I am Changing my name from **BOYAPATI VENKATESWARA RAO (Old Name)** to **BOYAPATI VENKATESWARLU (New Name).** Henceforth I am being called as **BOYAPATI VENKATESWARLU** for all purposes.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు జిల్లా, ప్రస్తుతం: పల్నాడు జిల్లా, దాచేపల్లి మండలం మరియు గ్రామం, బిసి కాలనీ, డోరు నెం.11-264-3రు కాపురస్తులు దండే చిన్న వెంకటేశ్వర్లు గారి కుమారుడు **దండే వీరయ్య** గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది.

నా క్లయింటు పేరిట గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, లాం గ్రామ డి.నెం.165 నందలి 279 చదరపు గజముల స్థలము అందలి డోరు నెం.1-57రుగా ఆర్‌సిసి డాబా యిల్లు కలదు. సదరాస్తి నా క్లయింటు పేరిటకు ది.05-11-2015న గోలి నిర్మల గారి నుండి దఖలు దస్తావేజు నెం.11500/2015 రుగా గుంటూరు జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడినది. అనంతరం సదరాస్తిని నా క్లయింటు తన కుమారుడైన దండే రామకృష్ణ గారికి ది.07-09-2017న దఖలు దస్తావేజు నెం.5532/2017 రుగా నల్లపాడు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు జరిపించడమైనది. అయితే ఈ రిజిస్ట్రేషన్‌కు కొన్ని రోజుల ముందుగానే నా క్లయింటు తన పేరిటకు రిజిష్టరు కాబడిన దఖలు దస్తావేజు నెం.11500/2015 ఒరిజినల్‌ను దాచేపల్లి సెంటర్‌కు జిరాక్సు కోసం వెళ్లుచుండగా పోగొట్టుకున్నారు. నా క్లయింటు తన కుమారుడికి కూడా రిజిస్ట్రేషన్ సమయంలో జిరాక్సు మాత్రమే అందజేసి రిజిస్ట్రేషన్ చేసినారు. కానీ పైన పేర్కొన్న దఖలు దస్తావేజు నెం.11500/2015 ఒరిజినల్‌ను నా క్లయింటు పోగొట్టుకున్నారు. సదరాస్తిపై నా క్లయింటు కుమారుడైన దండే రామకృష్ణ గారు హీరో హౌసింగ్ ఫైనాన్స్ వారి నుండి రుణము పొందుతున్నారు.

కావున బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా సదరు దస్తావేజు ఒరిజినల్ ఎవరికైనా దొరికిన యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ తెలియజేయగలరు. అలాగే సదరాస్తి విషయమై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన ప్రచురితమైన తేది నుండి 15 రోజులలోగా తెలియజేయగలరు.

సయ్యద్ ఆసిఫ్ అలీ, అడ్వకేట్
కోబాల్డ్‌పేట, గుంటూరు. 93941 55522

నారాయణపురంలో మరో వ్యాపారి అదృశ్యం

- టోకరా పెట్టిన వ్యాపారిని పట్టుకుంటే రూ.2 లక్షలు బహుమతి
- సోషల్‌మీడియాలో హల్‌చల్

విశాలాంధ్ర-దాచేపల్లి : కొట్ల బజారులో ఓ బంగారు నగల వ్యాపారి రూ.15 కోట్లకు పైగా అప్పులు చేసి కుటుంబంతో సహా పరారైన విషయం విదితమే. 20 రోజుల కితం దాచేపల్లిలో చోటుచేసుకున్న ఈ ఘటనతో బాధితులు లబోదిబోమంటున్నారు. అప్పటి నుంచి పోలీసులు బాధితులు అతని కోసం వెతుకుతున్నారు. ఈ నేపథ్యంలో బాధితులు ఓ అడుగు ముందుకేసి అతన్ని పట్టిచ్చిన వారికి రూ.2 లక్షల బహుమతి ప్రకటించారు. ఈ విషయాన్ని సోషల్‌మీడియాలో పెట్టారు. నిందితుడి కుటుంబ సభ్యులతో కూడిన ఆరుగురి ఫోటో హల్‌చల్ చేస్తోంది. అతని బాధితుల్లో ఓ మాజీ సర్పంచి కుటుంబం కూడా ఉంది. ఆయన మామ కుటుంబ సభ్యులు రూ.50 లక్షలకు పైగా అప్పు ఇవ్వడంతో వారంతా తల్లడిల్లుతున్నారు. ఆ మాజీ సర్పంచి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బాధితుల తరపున నిందితుడి ఆచూకీ కోసం గాలిస్తున్నారు. దీనిలో భాగంగానే నిందితుని సమాచారం ఇచ్చిన వారికి రూ.2 లక్షల బహుమానం ఇస్తామని అందులో పేర్కొంటూ, తెలిస్తే తక్షణమే సమాచారం ఇవ్వాలని కోరుతూ మూడు ఫోన్ నంబర్లు కూడా ఇచ్చారు. ఇది ఇప్పుడు తాజాగా హల్‌చల్ చేస్తోంది. ఇంకా రూ.లక్షల్లో అప్పులు ఇచ్చిన వారంతా గుండెలు బాదుకుంటున్నారు. దీని ప్రభావం దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని వ్యాపార వర్గాలపై పడింది. కొట్ల బజారులో పలువురికి అప్పులు ఇచ్చిన వారంతా డబ్బు తిరిగి ఇవ్వమని వత్తిడి చేస్తున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాలకు చెందిన ఐదారుగురు వ్యాపారులు గతంలో రూ.కోట్లలో ఐపీలు పెట్టి వెళ్ళిపోయిన విషయం విదితమే. చీటీపాటల నిర్వాహకులు కూడా పలువురు ఈ కోవలో ఉన్నారు. తాజాగా నారాయణపురంలో ఓ వ్యాపారి కనిపించడం లేదు. దాచేపల్లి కొట్ల బజారులో కూడా మరో ముగ్గురు వ్యాపారుల పేర్లు బయటకు వచ్చాయి. అందులో పురుగు మందుల దుకాణాదారుల పేర్లే వినిపిస్తున్నాయి.

పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కలిసిన అంజిరెడ్డి

విశాలాంధ్ర-వినుకొండ : వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పులిచర్ల అంజిరెడ్డి, పల్నాడు ఐటీ వింగ్ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం జిల్లా ఇంచార్జి పిన్నెల్లి రామకృష్ణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి చేయాల్సిన కార్యక్రమాల గురించి పనిచేయాలని పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి తెలిపారు.

పారిశుధ్య పనుల పరిశీలన

విశాలాంధ్ర-తెనాలి : మున్సిపల్ కమిషనర్ వార్డులలో మంగళవారం పర్యటించారు. ఆ వార్డులలో వీధివీధిని పరిశీలన చేశారు. అచటనున్న ప్రజలను వారి సాధక బాధకాలను తెలుసుకున్నారు. వార్డులలో పారిశుధ్య కార్మికులను తాము చేస్తున్న పనులను అడిగి తెలుసుకొని వారికి సలహాలు ఇచ్చారు. తెనాలి మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సానిటరి సెక్రటరీలు, సహాయ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రజలతో మాట్లాడుతూ తమ సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని, అదేరీతిలో వీధులు పరిశుభ్రంగా ఉండేందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

విస్తృతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-మంగళగిరి : కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కూటమి నాయకులు మంగళగిరి పట్టణం, రూరల్ మండలాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మంగళగిరి పట్టణం లోని ఎకో పార్క్‌లో కూటమి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎకో పార్క్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కూటమి నాయకులకు ఘనస్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తుల్లిమిల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్

విశాలాంధ్ర-పెదకూరపాడు : తాగునీటి చెరువు ప్రాంగణం.... రెండు వైపులా పచ్చని కొబ్బరి చెట్లు.. అంతా హరితమయం.. స్వచ్ఛమైన గాలి.. పక్షుల కిలకిలారావాలు.. ఉదయపు నడకకు ఇంతకంటే ఆహ్లాదకర వాతావరణం ఏముంటుంది? ఇది పెదకూరపాడు తాగునీటి చెరువుపై అప్పటి మేజర్ పంచాయతీ సర్పంచ్ అర్తిమల్ల నళిని రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నడకదారి గత ఐదేళ్ల వైసీపీ పాలనలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది. పూర్వ ప్రణాళిక మేరకు మళ్లీ నడకదారి అభివృద్ధి పనులను మంగళవారం కూటమి నేతలు ప్రారంభించారు. చెరువు కట్టల బలోపేతం... జంగిల్ క్లియరెన్స్, నడక మార్గం చదును... ఎర్రమట్టితో మెరవ తోలడం, చుట్టూ పచ్చదనం వంటి పనులు మార్చి నెలాఖరులోపు పూర్తి చేసి నడక మార్గానికి పూర్వపు వైభవం తీసుకొస్తామని ఈ సందర్భంగా రమేష్ అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెల్లంకొండ రాంగోపాల్రావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ వడ్లమూడి అప్పారావు, సీనియర్ నాయకులు మద్దినేని సత్యం, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మక్కెన సాగర్, మండల యువనేత నెల్లూరి మల్లికార్జున్, పంచాయతీ వార్డు మెంబర్ నాగుల మీరా, నల్లపనేని రమేష్, గళ్ళ అప్పారావు, మొహిద్దీన్ బచ్చా తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ లావాదేవీలపై అవగాహన

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రస్తుత కాలంలో డిజిటల్ లావాదేవీలు విపరీతంగా పెరిగిపోగా వాటితో పాటే సైబర్ మోసాలు జరుగుతున్నాయని, సురక్షితమైన లావాదేవీలు నిర్వహించాలంటే నమ్మకమైన యాప్స్‌ను వినియోగించాలని కేఎల్ యూనివర్సిటీ విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్ ప్రజలకు సూచించారు. ఆత్మకూరులో మంగళవారం కేఎల్‌యూ ఏఐ, డీఎస్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో డిజిటల్ లావాదేవీలను సురక్షితంగా సైబర్ మోసాలకు గురికాకుండా ఎటువంటి నమ్మకమైన యాప్స్‌ను వినియోగించాలనే అంశంపై గ్రామస్తులకు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు అవగాహన కల్పించినట్లు ఏఐ-డీఎస్ విభాగాధిపతి డాక్టర్ బి.తిరుపతిరెడ్డి తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి చెప్పారు. ప్రోగ్రాం ఆఫీసర్ వి.జోనితిన్, సమన్వయకర్త పి.సురేష్, వలంటీర్లను యూనివర్సిటీ ఇంఛార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్ తదితరులు అభినందించారు.

నిరుద్యోగ సమస్యపై పోరాటానికి అవకాశం కల్పించండి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నిరుద్యోగులు, న్యాయవాదులు, ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకులు, కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మొదలగు వారి సమస్యలపై పోరాటం చేయడానికి తనకు అవకాశం కల్పించాలని హైకోర్టు న్యాయవాది, పోటీ పరీక్షల నిపుణులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి గుమ్మా శ్రీనివాస్ యాదవ్ పట్టభద్రుల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ డిగ్రీ చదివిన నిరుద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులను దృష్టిలో పెట్టుకుని, ఒక 10 అంశాలతో స్వంత మేనిఫెస్టోతో ఎమ్మెల్సీగా పోటీ చేయుచున్నానని చెప్పారు.

శాసనసభా గౌరవం పెంచేలా అసెంబ్లీ : జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : రాష్ట్ర శాసనసభా గౌరవం పెంచేలా ఈసారి అసెంబ్లీ నిర్వహణ ఉంటుందని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జివి ఆంజనేయులు అన్నారు. అందుకోసమే ఈనెల 22, 23 తేదీల్లో ఎమ్మెల్యేల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో విప్‌లు అందరితో సమావేశం అనంతరం మీడియాలో మాట్లాడారు. ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహిస్తున్న అవగాహన సదస్సులకు ముందు రోజు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, తర్వాతి రోజు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథులుగా హాజరు కాబోతున్నారని వెల్లడించారు.

ప్రభుత్వాసుపత్రిలో గుండెపోటుకు ఇంజెక్షన్

విశాలాంధ్ర-చిలకలూరిపేట: గుండె పోటు బారిన పడినవారికి వెంటనే అందించే టెనెక్టిప్లస్ ఇంజెక్షన్ అందుబాటులో ఉందని చిలకలూరిపేట 100 పడకల ఏరియా ప్రభుత్వ వైద్యశాల ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలలో రూ. 45 వేలు విలువచేసే ఈ ఇంజెక్షన్‌ను రోగులకు అందజేస్తున్నామన్నారు. గుండెపోటు లక్షణాలు కనిపించిన గంటలోపు (గోల్డెన్ అవర్) ఆసుపత్రికి రావాలన్నారు.

వైసీపీ అధికారంలోకి రాదు : ఆళ్ల హరి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రాష్ట్ర రాజకీయాల్లో జనసేన ఉన్నంతకాలం వైసీపీ అధికారంలోకి రాదని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. ప్రజారాజ్యం రూపాంతరం చెంది జనసేన అయిందంటూ మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలపై వ్యంగ్యంగా మాట్లాడిన వైసీపీ నేత అంబటి రాంబాబుపై ఆయన మంగళవారం పార్టీ కార్యాలయంలో నిప్పులు చెరిగారు. ఈసందర్భంగా జనసేనపై ఎవరు మాట్లాడినా సహించేది లేదన్నారు. ఊసరవెల్లి ముదిరి అంబటి అయిందంటూ ఎద్దేవా చేశారు.

రాష్ట్రాన్ని అప్పులమయం చేశారు : దేగల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అబద్ధాలు, మోసాలతో వైసీపీ ప్రభుత్వం ప్రజలను వంచించి రాష్ట్రాన్ని అప్పణంగా దోచేసి అప్పుల కుప్పగా మార్చారని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఐడీసీ)ఛైర్మన్ దేగల ప్రభాకర్ విమర్శించారు. మంగళవారం గుంటూరు అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రభాకర్ విలేకరులతో మాట్లాడారు. 2.0 అనేది జగన్ చివరి వెర్షన్ కాబోతుందన్నారు. వైసీపీ అధినేత జగన్‌ను రాష్ట్ర ప్రజలు ఇక నమ్మే పరిస్థితిలో లేరని, టీడీపీ కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలకు భరోసా కలిగిందన్నారు. క్రిమినల్ కేసులున్న వారు పాలకులైతే జరిగే నష్ట ప్రభావం రాష్ట్రం గత ఐదేళ్ళ చవిచూసిందని, హత్యలు చేసి దర్జాగా పాలన సాగించి, తమ తప్పులు కప్పిపుచ్చుకునేందుకు నిస్సిగ్గుగా ఎదుటివారిపై బురదజల్లారని ఆయన మండిపడ్డారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-పెదకాకాని : అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి సీఎం సహాయనిధితో మంజూరైన చెక్కులను మంగళవారం పార్టీ కార్యాలయంలో పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పంపిణీ చేశారు. పెదకాకాని మండలం పెదకాకాని గ్రామానికి చెందిన గుత్తికొంటి రామయ్యకి రూ.66,311లు, వెనిగండ్ల గ్రామానికి చెందిన కన్నబోయిన బ్రహ్మంకి రూ.26,500లు, నంబూరు గ్రామానికి చెందిన రామలక్ష్మికి రూ.35 వేలు, గుమ్మా శ్రీనివాసరావుకి రూ.31,228లు చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే నరేంద్ర కుమార్‌ను సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ష్నైడర్ ఎలక్ట్రికల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లతో విజ్ఞాన్ ఒప్పందం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీ- బెంగళూరులోని ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బెంగళూరులోని ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ సుమతి సహగల్‌తో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. వర్సిటీ వీసీ మాట్లాడుతూ ష్నైడర్ ఎలక్ట్రిక్ కంపెనీతో దేశంలోని మొత్తం అకడమిక్ ఇన్‌స్టిట్యూట్‌లలో 'గ్రీన్ యోధ' మీద అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న మొట్టమొదటి యూనివర్సిటీ తమదేనని పేర్కొన్నారు. ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ సుమతి సహగల్ మాట్లాడుతూ అధ్యాపకులను, విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదునివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ జనరల్ మేనేజర్లు పవన్ అన్నవరం, చైతన్య వీఎన్ఎస్, జనరల్ మేనేజర్ రమేష్ ధావల, డెప్యూటీ జనరల్ మేనేజర్ జి.కరుణ, మేనేజర్ ఎం.మణీందర్, విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

కలంకారి డిజైన్లపై అవగాహన

విశాలాంధ్ర - గూడూరు: పోల వరం గ్రామంలో మంగళవారం స్నేహిత కలంకారి యూనిట్ దగ్గర హెచ్‌సిఎల్ ఫౌండేషన్ సహకారంతో వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో కొత్త రకాల డిజైన్లపై ఎర్త్ కలర్స్, ఫ్యాబ్రిక్ పైన రంగులు అద్దే విధానం పై ట్రైనర్ యక్కల పీతాంభరదరావు అవగాహన కల్పించారు. హ్యాండీ క్రాఫ్ట్ డిపార్ట్మెంట్ నుంచి ఫీల్డ్ ఆఫీసర్ సుదీప్ కలంకారి కార్డ్స్ గురించి మరియు డిపార్ట్మెంట్ కలంకారి ట్రైనింగ్ గురించి, డిపార్ట్మెంట్ ఎక్సిబిషన్ గురించి, లోన్స్ గురించి తెలియజేశారు. మాజీ సర్పంచ్ కారుపర్తి శ్రీనివాసురావు, వాసవ్య మహిళా మండలి సభ్యులు లక్ష్మణ్, హాసిని, కలంకారి ఆర్టిసన్స్ పాల్గొన్నారు.

స్వర రసోదయ కళాశాల ఘంటసాల

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: చలన చిత్ర నేపథ్య గాయకుడు, తన స్వరంతో తెలుగు చలనచిత్ర సీమను సుసంపన్నం చేసిన గంధర్వ గాయకుడు ఘంటసాల స్వర రసోదయ కళాశాల అని పలు కళా సంస్థల ప్రముఖులు అన్నారు. మంగళవారం తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో పద్మశ్రీ ఘంటసాల సంగీత కళావేదికచే 2009లో ఆవిష్కరించిన ఘంటసాల విగ్రహానికి అంజలి ఘటించారు. శ్రీ కళాభారతి, ఘంటసాల సంగీత కళావేదిక అధ్యక్షులు శింగంశెట్టి చంద్రశేఖర్, జిఆర్కె పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షుడు గోళ్ళ నారాయణరావు, తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు, బోడి ఆంజనేయ రాజు, గాయకులు దేవిడ్ రాజు, శ్యాంప్రసాద్, చంద్రశేఖర్, డాక్టర్ రామతీర్థ, మండవ దామోదరశివ తదితరులు మాట్లాడుతూ ఘంటసాల గానం తెలుగుజాతికి వరమని, ఘంటసాల చిరస్మరణీయుడని శాస్త్రీయ సంగీత విద్వాంసునిగా, నేపథ్య గాయకునిగా ఆయన కీర్తి అజరామరమన్నారు.

మాధవరంలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-ఏ కొండూరు: రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకు గుర్తింపు ఇవ్వడం ద్వారా సులభంతరం చేసి పారదర్శకంగా వెళ్లవచ్చు అని ఇది రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వ సమన్వయంతో చేస్తున్న బహత్ర కార్యక్రమాన్ని ఈ కొండూరు మండలం వ్యవసాయ శాఖ అధికారి షేక్ టిప్పు సుల్తాన్ అన్నారు మంగళవారం మండలంలోని మాధవరం గ్రామంలో పొలం తెలుస్తుంది కార్యక్రమాన్ని రైతులతో కలిసి ఆయన చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం కిసాన్ చెల్లింపులు అన్నదాత సుఖీభవ పంటల భీమా పై రుణాలు సూక్ష్మసేద్యంపై రాయితీ పంట రుణాలు పెట్టుబడి సాయం తదితర పథకాలు నేరుగా పొందే వీలు కలుగుతుందని ఆయన అన్నారు గ్రామాల్లో గల ప్రతి రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి రైతు గుర్తింపు సంఖ్యను పొందాలని ఆయన సూచించారు

తిరుపతమ్మ కల్యాణోత్సవం ప్రారంభం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: సత్తుపల్లి రోడ్డులోని శ్రీగోపరాజు సమేత తిరుపతమ్మ అమ్మవారి కల్యాణోత్సవాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపరాజు స్వామిని పెండ్లి కుమారునిగా అలంకరించి, ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకపూజలు చేశారు. రాత్రి 9.32గంటలకు స్వామివారి కల్యాణం, ఈ సందర్భంగా పెద్దఎత్తున అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయకమిటీ సభ్యులు తెలిపారు.

పాడి రైతుల శ్రేయస్సే ధ్యేయం

విశాలాంధ్ర-కూచిపూడి: గ్రామాల్లోని పాడి రైతుల శ్రేయస్సు కృష్ణా మిల్క్ యూనియన్ ధ్యేయమని పామర్రు పాలశీతలకేంద్రం మేనేజర్ చిట్టూరి దామోదర కృష్ణ గోపీనాథ్ పేర్కొన్నారు. మొవ్వ పాల కేంద్రంలో కృష్ణా మిల్క్ యూనియన్ వజ్రోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం రైతుల అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి పరిశ్రమలో కొనసాగుతున్న మూడు తరాల రైతులను సత్కరించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పాడి రైతులే కేంద్రాలకు అండదండలని పాల పరిశ్రమ మనుగడకు వారందించే ప్రోత్సాహమే కృష్ణా మిల్క్ యూనియన్ బలమని పేర్కొన్నారు. మొవ్వలో పాల కేంద్రాన్ని స్థాపించి(11 ఫిబ్రవరి 1965) 60 యేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. సొసైటీలోని 140 మంది రైతులకు పాలక్యానులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ పాలకమండలి సభ్యులు బొమ్మారెడ్డికృష్ణారెడ్డి (పామర్రు), సొసైటీ అధ్యక్షుడు మండవ కోటేశ్వరరావు, సన్మాన గ్రహీతలైన పాడి రైతులు మండవ వెంకట్రావు, మండవ వెంకటేశ్వరరావు, తాతినేని శ్రీనివాసరావు, తాతినేని ఉమా మహేశ్వరరావు, వీర్ల శివ నాగరాజు, బ్యాంకు విశ్రాంతి అధికారి మండవ(బుజ్జి) కోటేశ్వరరావు, వేతన కార్యదర్శి డి.నాగరాజు, సహాయకుడు సుందరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెదసనగల్లు సొసైటీలోని 80మంది రైతులతో కారకంపాడు సొసైటీలో అధ్యక్షుడు కొలుసు దేవయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించి రైతులకు పాల క్యానులను పంపిణీ చేసి వజ్రోత్సవకరపత్రాలను ఆవిష్కరించారు.

అశ్వర్థ నారాయణమూర్తి వర్ధంతి

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: గ్రామ సమగ్రాభివృద్ధిలో కీలక పాత్ర వహించి, జాతీయ స్థాయిలో గుడ్లవల్లేరు ఖ్యాతిని విస్తరింప చేసిన మహనీయులు ఎ.ఎ.ఎన్.ఎమ్ అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్.పాలిటెక్నిక్, ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు అడుసుమిల్లి అశ్వర్థనారాయణ మూర్తి 38వ వర్ధంతి కార్యక్రమం పాలిటెక్నిక్ ఆవరణలో మేనేజింగ్ ట్రస్టీ వల్లూరుపల్లి రామకృష్ణ, ట్రస్ట్ సభ్యులు వల్లభనేని సుబ్బారావు సమక్షంలో ఘనంగా నిర్వహిం చారు. తొలుత ట్రస్ట్ సభ్యులు జ్యోతి ప్రజ్వలన గావించి, ఆయన చిత్రపటానికి పుష్పాంజలిని ఘటించారు. అనంతరం మేనేజింగ్ ట్రస్టీ వి.రామకృష్ణ మాట్లాడుతూ అడుసుమిల్లి అశ్వర్థనారాయణ మూర్తి ధన్య జీవి అని, గుడ్లవల్లేరు గ్రామ సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడ్డారని దానిలో భాగంగా భూమి తనకా బ్యాంకు, పశువుల సంత, ఎస్.ఈ.ఆర్.ఎమ్ ఎడ్యుకేషనల్ సొసైటీ, సాంకేతిక విద్య కోసం ఎ.ఎ.ఎన్.ఎమ్ అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ ఎడ్యుకేష నల్ సొసైటీ ఇలా ఆయన చివరి దశలో గ్రామ జనజీవన చైతన్యం కోసం ఏర్పాటు చేసిన ప్రైవేట్ ట్రస్ట్ ఇవన్నీ ఆయన్ని గొప్ప వ్యక్తిగా, అందరికి ఆదర్శ ప్రాయుడిగా నిలిపాయని చెప్పారు. అనంతరం ట్రస్ట్ సేవ కార్యక్రమంలో భాగంగా 2024-25 సంవత్సరం పేదలకు మరియు అనాధలు అయినా 20 మంది వృద్ధులకు నెలసరి జీవన భృతిగా రూ.300/- చొప్పున అలాగే దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న ఆరుగురు వృద్ధులకు ఒక్కొక్కరికి ఏకమొత్తంగా రూ.15,000/- ఆర్థిక సహాయం అందించడము జరిగిందని ఎ.ఎ.ఎన్.ఎమ్ అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ గుడ్లవల్లేరు ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ డైరెక్టర్ శ్రీ నారాయణం శ్రీనివాస మూర్తి గారు వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ శ్రీ వల్లూరుపల్లి రామకృష్ణ, కొడాలి వెంకట కృష్ణారావు, వల్లభనేని సుబ్బారావు, అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఉప్పలపాటి సత్యనారాయణ, పొట్లూరి రవికుమార్, జంగం మోహనరావు, డి.సురేంద్ర బాబు, పూర్వ లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వై.పి.సి ప్రసాద్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీమతి నిమ్మగడ్డ శశికళ, లయన్స్ క్లబ్ సెక్రటరీ పెరుమాళ్ళు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ బి.కరుణ కుమార్, సంస్థల యాజమాన్య సభ్యుల సహోదారు డా.పొట్లూరి రవీంద్ర బాబు, ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎ.లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ మార్కెట్లో న్యూ టయోటా క్యామ్రి విడుదల

విశాలాంధ్ర- విజయవాడ లబ్బీపేట : ఆటోమొబైల్ దిగ్గజం టయోటా కంపెనీ తమ సరి కొత్త ప్రీమియం సెడాన్ క్యామ్రిను మంగళవారం ఎనికేపాడు లక్ష్మి టయోటా షోరూంలో కెనరా బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రవి కుమార్ సిన్హా, లక్ష్మి టయోటా సీఈఓ రామకృష్ణ మార్కెట్లోకి విడుదల చేసారు. ఈ సందర్భంగా లక్ష్మి టయోటా సేల్స్ జనరల్ మేనేజర్ రాఘవ ప్రసాద్ మాట్లాడుతూ టయోటా నూతనంగా ప్రవేశపెట్టిన ఈ న్యూ క్యామ్రి కారు శక్తివంతమైన 2.5 లీటర్ హైబ్రిడ్ పెట్రోల్ ఇంజిన్ తో 230 హార్స్ పవర్ మరియు 25. 49 కిలోమీటర్ మైల్ ఏజ్ ఇస్తుంది అని తెలియ చేసారు.అద్భుతమైన ఎక్స్టీరియర్ లుక్స్ తో పటు అధునాతమైన టెక్నాలజీ, విశాలవంతమైన ఇంటీరియర్స్, 9 ఎయిర్ బాగ్స్ మరియు టయోటా సేఫ్టీ సెన్స్ లాంటి అనేక భద్రతా ప్రమాణాలు కలిగివుందని తెలిపారు. ఈ కారు ఎక్స్ షోరూం ప్రారంభ ధర రూ.48,00,000 అని తెలిపారు. ఇది ఆకర్షణీయమైన 6 రంగులలో లభిస్తుందని తెలిపారు. ఈ నూతన క్యామ్రి బుకింగ్స్ ప్రారంభమైనవని, వివరాలకు షోరూం నందు సంప్రదించవలసిందిగా రాఘవ ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి టయోటా సేల్స్ జనరల్ మేనేజర్ రాఘవ ప్రసాద్, లక్ష్మి టయోటా సర్వీస్ జనరల్ మేనేజర్ పవన్, మరియు ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు, కష్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-తిరువూరు: మల్లెల, రామన్నపాలెం గ్రామాలలో జి.కెనడి, సహాయ వ్యవసాయ సంచాలకులు, తిరువూరు ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఏడీఏ మాట్లాడుతూ ప్రతి రైతుకూ 11 అంకెల గుర్తింపు సంఖ్యను వ్యవసాయ శాఖ ద్వారా జారీ చేస్తున్నందున స్వంత భూమి కలిగిన రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని రైతు సేవా కేంద్రాలలో నమోదు పరుచుకోవాలని అన్నారు. రైతు (ఫార్మర్) రిజిస్ట్రీ అమలు ఆధార్తో దేశంలోని ప్రతి పౌరునికీ గుర్తింపు ఇచ్చినట్టుగానే ప్రతీ రైతుకు 11 నెంబర్లతో యూనిక్ కోడ్ (యూఐ)ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించిన సంగతి తెలిసిందే. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలన్న సంకల్పంతో రైతులకు ఈ గుర్తింపు సంఖ్యను ఇస్తామని తెలియజేశారు. ప్రస్తుతం భూ యజమానులకు మాత్రమే ఫార్మర్ రిజిస్ట్రీ జరుగుతోంది. తొలుత పీఎం కిసాన్ లబ్ధిదారులకు ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్లు జారీ చేస్తారు. ఆ తర్వాత మిగిలిన భూ యజమానులకు జారీ చేయనున్నారు. కేంద్ర, రాష్ట్రాల పథకాలు పొందాలంటే భూ యజమానులు తప్పనిసరిగా ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

పాఠశాలకు మైక్రో స్కోప్ అందజేత

విశాలాంధ్ర-తిరువూరు: అంతర్జాతీయ మహిళ, బాలికల సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలికల్లో సైన్స్ పరిశోధనల పట్ల మరింత ఆసక్తి పెంచేందుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల, గానుగ పాడుకు అవసరమైన అరువేల రూపా యలు విలువ చేసే మైక్రో స్కోప్‌ను ఆంగ్ల ఉపాధ్యా యుడు, జెవివి జిల్లా కార్యదర్శి ఎం.రాం ప్రదీప్, పాఠశాల హెచ్.ఎం జి.ఆదిలక్ష్మికి మంగళవారం అంద జేశారు. కార్యక్రమంలో జెవివి మండల కార్యదర్శి డి.సు దర్శన్, ఉపాధ్యాయులు వి.సాయిరాం, ఎస్.రాజేంద్ర ప్రసాద్, ఎస్.రామారావు, ఎం.సాంబశివరావు, ఏ.వెంక టేశ్వర్లు, బి.రాము తదితరులు పాల్గొన్నారు.

విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-కూచిపూడి: వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ(డిజిటలైజేషన్) చేయటానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరైతుకు14నెంబర్ల ప్రత్యేక విశిష్ట సంఖ్యను ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందజేస్తుందని ఈ నెలాఖరు లోపుగా సొంత పొలాలు కలిగిన ప్రతి ఒక్క రైతు తన సమీపంలోని రైతు సేవా కేంద్రంలో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కంచర్ల శివప్రసాద్ కోరారు. రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం లేదా ఆర్ఓఆర్ ఐబి కాపీ తోపాటు ఆధార్ లింక్ అయిన ఫోను తీసుకువెళ్లి నమోదు చేయించుకోవాలని సూచించారు. దీనివలన భవిష్యత్తులో ప్రభుత్వ అందించే ప్రయోజనాలు పథకాలు రాయితీలు ఈ విశిష్ట సంఖ్య ఆధారంగా ఇస్తారని త్వరగా నమోదు చేయించుకోవాలని పిలుపునిచ్చారు.

పాఠశాలను పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: రానున్న శాసనమండలి ఎన్నికలకు సంబంధించి విస్సన్నపేట జడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం తిరువూరు ఆర్డీవో మాధురి పరిశీలిం చారు. ఓటర్లకు కల్పించాల్సిన సదుపాయాల కల్పనపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం పాఠశా లలో మధ్యాహ్నభోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థు లతో కలసి భోజనం చేశారు. నూతనంగా అమలులోకి వచ్చిన మెనూ, దీనిపై విద్యార్థుల నుంచి అభిప్రాయా లను సేకరించారు. తహశీల్దారు లక్ష్మీకల్యాణి, ఆర్ఐ సుజాత, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా టీడీపీ

విశాలాంధ్ర-గన్నవరం: కార్మికుల పట్ల తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆ పార్టీ టిఎన్టియుసి రాష్ట్ర కన్వీనర్, ప్రభుత్వ ఆసుపత్రి డెవలపింగ్ డైరెక్టర్ నాగప్రసాద్ బుస్సే అన్నారు. గన్నవరం ఆర్టీసీ డిపోలో మంగళవారం నాగ ప్రసాద్ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కే శివాజీకు సమస్యల పరిష్కారం నిమిత్తం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాగప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్మికుల పక్షపాతి అన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లగా డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కార మార్గానికి కృషి చేస్తానని తెలిపినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలుగునాడు ట్రేడ్ యూనియన్ నాయకులు బూసే నగేష్, కార్మికులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

సర్పంచ్‌కు విశిష్ట సేవా పురస్కారం

విశాలాంధ్ర-అవనిగడ్డ: పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ మదర్ తెరిసా విశిష్ట సేవా పురస్కా రానికి ఎంపికైనట్లు ఎంపిక కమిటీ చైర్మన్ ఆకుమళ్ళ నాని మంగళవారం చరవాణి ద్వారా సమాచారం ఇచ్చారు. మదర్ తెరిసా జాతీయ విశిష్ట సేవా పుష్కారానికి అవనిగడ్డ మండల పరిధిలోని పులిగడ్డ గ్రామ సర్పంచ్ ఇటీవల కృష్ణా వరదల్లో గ్రామస్తులకు అండగా ఉంటూ రేయింబగులు కరకట్ట పరిరక్షణకు చర్యలు చేపట్టి గ్రామస్తులను కాపాడారన్నారు. ఈనెల 26వ తేదీన హైదరాబాదులోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో విజయ్ కుమార్ అవార్డు అందుకోనున్నారు. ఆయన ఎన్నికపై మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పులిగడ్డ పిచ్చే శ్వరరావు గ్రామ కార్యదర్శి అనిత ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, పలువురు సర్పంచులు అభినందనలు తెలిపారు.

నేడు మాంటిస్సోరిలో వైద్యశిబిరం

విశాలాంధ్ర-విజయ వాడ: వివిధ ఆరోగ్య సమస్యలో బాధపడే వారికి మాంటిస్సోరి కాలేజ్ ఆఫ్ ఫిజియో థెరపీ ఆధ్వర్యంలో ఈ నెల 12, 13, 14 తేదీలలో మూడు రోజులు పాటు ఉదయం 9:30 నుంచి 1 గంట వరకు ఉచిత మెడికల్ ఫిజియోథెరపీ క్యాంపును నిర్వహి స్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వరదరాజ్ తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కరపత్రాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ మాంటిస్సోరి ఫీజియోథెరఫీ కాలేజ్ ప్రారంభించి 25 సంవత్సరాలు అయిన సంద ర్భంగా మెగా ఫీజియోథెరపి క్యాంపు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారి కావూరి చైతన్య ఈ ఉచిత ఫిజియోథెరఫీ క్యాంపును ప్రారంభి స్తారని చెప్పారు. నగరం, శివారు ప్రాంతాల్లో ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫీజియోథెరఫీ వైద్యులు నీలిమ రతన్, నవ్య కొడాలి, కె.విజయసుజాత, ఎన్ఎస్ఎస్ మౌనిక పాల్గొన్నారు.

ఆలపాటిని గెలిపించాలి

విశాలాంధ్ర-పెదన: ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆల పాటి రాజేంద్రప్రసాద్ గెలిపించాలని బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ అడ్వర్టైజ్ బోర్డు కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు అన్నారు. ఈ మేరకు పెడన మండలం చోడవరం ఎస్వి పల్లి గ్రామాల్లో మంగళవారం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్‌తో కలిసి ఆయన శాసనమండలి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ముందు మూడు ఎమ్మెల్సీలను గెలిపించి కూటమి ఘన విజయానికి బాటలు వేసిన విద్యావంతులు మరోసారి కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ నీటి సంఘం అధ్యక్షుడు గూడవల్లి భద్రాచలం స్థానిక పాల సంఘం అధ్యక్షుడు ఉసా జ్వాలా బాబు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

తల్లి మరియా.. కరుణ హృదయా..!

- ముగిసిన గుణదల లూర్దుమాత మహోత్సవాలు
- భక్తులు హృదయ పరివర్తన పొందాలి
- బిషప్ జోసెఫ్ రాజారావు

విశాలాంధ్ర- విజయవాడ ఎడ్యుకేషన్ : మరియమాత భక్తులమైన మనం మహోత్సవాలను సందర్శించినప్పుడు హృదయ పరివర్తన పొంది, తిరిగి వెళ్లాలని విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు అన్నారు. గత మూడు రోజులుగా జరుగుతున్న గుణదల (లూరు) మాత 101వ ముగింపు మహోత్సవాలకు మంగళవారం ఉదయం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు దివ్య సందేశమిచ్చారు. మరియతల్లి పరమ పవిత్రురాలని దేవునికి జన్మనిచ్చి సంపూర్ణ అనుగ్రహాలు పొందారని తెలిపారు. గుణదల కొండపై కొలువై ఉన్న లూర్దుమాత ఆశీస్సులు, దీవెనలు భక్తులకు మెండుగా లభిస్తున్నాయని అందుకే ఆమెకు భక్తులు నీరాజనాలు పలుకుతున్నారని చెప్పారు. ప్రతి కతో లిక కుటుంబం ఆలోచనలు పవిత్రంగా ఉండాలని అన్నారు. శిలువ అంటే అర్థం దేవుని శక్తి అని, శిలువ పుణ్యమార్గం వైపు భక్తులను నడిపిస్తుందన్నారు. ఫ్రాన్సు దేశంలోని లూర్దునగరంలో బెర్నదెత్ అనే బాలికకు లూర్దు మాత 18 సార్లు దర్శన మిచ్చిందని తెలిపారు. కతోలిక భక్తులమైన మనకు యేసుప్రభువు మార్గం కావాలన్నారు. 2025 సంవత్సరాన్ని జగద్గురువులు పోప్ ఫ్రాన్సిస్ వారు జూబ్లీ సంవత్సరంగా ప్రకటించారని అన్నారు. గుణదల పుణ్యక్షేత్రం దగ్గరలో నూతనంగా నిర్మిస్తున్న శతాబ్ది లూర్దుమాత దేవాలయం త్వరగా పూర్తికావాలని దేవుని ప్రార్థిద్దామని చెప్పారు. అనంతరం బిషప్ గ్రాసి హైస్కూల్ గ్రౌండ్లో ప్రత్యేకంగా అలంకరించిన పూజాపీఠంపై బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు, గుంటూరు కతోలిక పీఠం బిషప్ చిన్నాబత్తిన భాగ్యయ్య, ఇటాలియన్ విశ్రాంత బిషప్ సీజర్ బోనవెంచర్, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, వికర్ జనరల్ ఫాదర్ మేశపాం గాబ్రియేలు, ఫాదర్ తోట సునీల్ రాజు, ఫాదర్ తెలగతోటి పౌలు, డయోసిస్ గురువులు ముగింపు మహోత్సవాల "సమిష్టి దివ్యపూజబలి" సమర్పించారు. పూజానంతరం బిషప్ జోసెఫ్ రాజారావు, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, తదితర డయోసిస్ గురువులు కతోలిక భక్తులకు దివ్యసత్ప్రసాదం అందజే శారు. ఫాదర్ బి. జాన్ పీటర్ రచించిన "దివ్యపూజాబలి" పుస్తకాన్ని పీఠాధిపతులు ఆవిష్కరించారు. మధిర బెర్నాబ్ ఆధ్వర్యంలో విజయవాడ మేత్రాసన గాయక బృందం ఆలపించిన దివ్యబలిపూజా గీతాలు, పీఠాధిపతులచే ప్రశంసలు అందుకున్నాయి. ఈ కార్యక్రమంలో రెక్టర్ ఏలేటి విలియం జయరాజు, ఎస్ఎస్సి డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్, డైరెక్టర్ ఫాదర్ కొలకాని మరియన్న, ఫాదర్ తెలగతోటి పాలు (జర్మనీ), ఫాదర్ వల్లే జోజిబాబు, ఫాదర్ పసల తోమాస్, ఆస్ట్రియా దేశపు కతోలిక భక్తులు, డయోసిస్ గురువులు, కన్యాస్త్రీలు, అశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మూడోరోజు మంగళవారం గుణదలమాత ముగింపు ఉత్సవాలలో అలరించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఘంటసాల పాటలు ప్రశాంతంతకు సోఫనాలు

విశాలాంధ్ర - గుడివాడ : కర్ణాటక, హిందుస్తానీ సంగీతాల్లో ప్రావీణ్యం పొంది కచేరీలు చేసి, సంగీతం దర్శకత్వం చేసిన ఏకైక వ్యక్తి అమరజీవి ఘంటసాల వెంక టేశ్వరరావు మాత్రమేనని పాటలు రూపంలో ఎప్పటికీ అయన చిరంజీవి గానే ఉంటారన్ని సమాఖ్య గౌరవ అధ్య క్షులు బి.వి మోహనరెడ్డి, అధ్యక్షులు విన్నకోట సత్యనారాయణ (బుజ్జి)లు అన్నారు. మంగళవారం కళాకారుల సమాఖ్య అధ్వర్యంలో స్థానిక కోగంటి రాజబాపయ్యచౌక్ వద్ద గల ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహం వద్ద అయన 51వ వర్ధంతిని పురస్కరించుకుని ఘంటసాల విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఘంటశాల పాడిన పాటలు స్ఫూర్తిదాయకంగా నిలి చాయని, ఎటువంటి ఒత్తిడిలో ఉన్న ఆయన పాటలు వింటే మానసిక ప్రశాంతత కల్గుతుందని పేర్కొన్నారు. మధుర గాయకుడు ఘంటశాల వెంక టేశ్వరరావు తన గానామృతంతో ప్రపం చ వ్యాప్తంగా అభిమానులను సంపా దించుకున్నారని, ఆయన నేటి తరం కళాకారులకు ఆదర్శప్రాయులన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి అత్మ కూరి సాంబశివరావు, ఉపాధ్యక్షులు లోయ రాధకృష్ణ, బి.వి సత్యనారా యణ, పాత శ్యామ్, నాగరాజు, నాగే శ్వరరావు, కళాకారులు పాల్గొన్నారు.

మార్చి 6 నుంచి ఇండియావుడ్ 2025 ప్రదర్శన

విశాలాంధ్ర-విజయవాడ: అగ్రగామి వృత్తిపనులు, ఫర్నిచర్ తయారీ ప్రదర్శన 'ఇండియావుడ్ 2025' మార్చి 6-9 తేదీలలో న్యూఢిల్లీ ఎన్‌సీఆర్ గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్‌పో మార్కెట్ అండ్ సెంటర్ (ఐఈఎంఎల్)లో జరుగుతుంది. న్యూరెమ్బర్గ్‌మెస్సెస్ ప్రపంచ వ్యాప్త వృత్తి పనుల పోర్ట్‌ఫోలియోలో భాగమైన ఈ ప్రత్యేకమైన మైల్‌స్టోన్ ఎడిషన్, ఇండియాను ఒక తయారీ శక్తిగా, వృత్తిపనులు, ఫర్నిచర్ రంగంలో ఒక ముఖ్యమైన ప్రపంచ నాయకుడిగా వెలుగుచూస్తున్న దిశగా ప్రతిబింబిస్తుంది. . ప్రొద్యూసర్లు, సరఫరాదారులు, సాంకేతిక నిపుణులు, వృత్తిపరిశ్రమ ప్రొఫెషనల్స్‌ను ఒక వేదికపైకి తీసుకువస్తున్న ఈ ప్రదర్శన గత రెండున్నర దశాబ్దాల్లో సాంకేతిక అభివృద్ధులు, సస్టైనబుల్ ప్రాక్టీసెస్, ప్రపంచస్థాయి సహకారాలను పునరుద్ధరించింది.

ఘంటసాల గానం తెలుగువారి హృదయాల్లో సుస్థిరం

విశాలాంధ్ర - ఘంటసాల: మధుర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వర రావు గానాంమృతం తెలుగువారి హృదయాల్లో సుస్థిరమని జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ తెలిపారు. మంగళవారం ఘంటసాల లో మధుర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 51 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఘంటసాల పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ వేమూరి ప్రమోద్ కుమార్, ఘంటసాల కళా సమితి కార్యదర్శి పోతన వెంకటేశ్వరరావు, ప్రముఖ రేడియో ఆర్టిస్ట్ బలే వెంకటేశ్వరరావు ,తదితర ప్రముఖులతో కలిసి వెంకటరామ కృష్ణ స్వాతంత్ర్యసమరయోధుడు ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రముఖులతో పాటు వైద్య సిబ్బంది కృష్ణ, శివ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

13న రాష్ట్ర మాదిగ నాయకుల రౌండ్ టేబుల్



విశాలాంధ్ర-గన్నవరం: నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ ఆధ్వర్యంలో మార్చి 13వ తేదీన జరిగే లక్ష గొంతులతో వేల డప్పులు బహిరంగ సభను విజయ వంతం చేయడానికి దండు వీరయ్య మాదిగ ఆదేశానుసారం అరుంధతి మాదిగ మహిళా సమైక్య అధ్యక్షురాలు కొమ్మని కవిత ఆధ్వర్యంలో రాయ్ నగర్ కళ్యాణమండపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తారని కొమ్మని కవిత తెలిపారు. ఈ సంద ర్భంగా విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ., ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఎమ్మార్పీఎస్ నాయకులందరూ ఒకే తాటిపై వచ్చి, మన జాతి లక్ష్యాన్ని సాధిద్దామని, మాదిగలకు, మాదిగ ఉప కులాలకు న్యాయం చేసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉంది కాబట్టి రాష్ట్ర నలుమూలల నుండి ప్రతి ఎమ్మార్పీఎస్ నాయకులు గన్నవరంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరై విజయ వంతం చేయడానికి తమ సలహాలు, సూచనలు ఇవ్వాలని దండు వీరయ్య మాదిగ కోరారని కొమ్మని కవిత పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు బోకినాల సాంబశివరావు, మంగళంపూడి నాగేశ్వరరావు,నిమ్మకూరు కిరణ్ కుమార్,ఇందుపల్లి అనురాధ,కంచర్ల సుధాకర్,ఇంటూరి గజేంద్ర,అగ్నిపర్తి అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

సుపోషిత్ పై సమీక్ష

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సుపో షిత్ కార్యక్రమంపై సమీక్ష సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.విజయ సారథి మాట్లాడుతూ మండలంలోని అంగలూరు, శేరిదగ్గుమిల్లి, పురిటిపాడు, కౌతవరం, వడ్లమన్నాడు గ్రామ పంచా యతీలు సుపోషిత్ కార్యక్రమానికి ఎంపికయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో గల 27 అంగన్వాడీ కేంద్రాల టీచర్స్‌తో సమీక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ వాణి మాట్లాడుతూ ఎంపికైన అంగన్వాడీ కేంద్రాలు ఏవిధంగా నిర్వహించాలి అనే మార్గదర్శకా లను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏ.ఓ. ఇమ్రాన్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కూడేరులో కావూరి వారి అమ్మవారి ఉత్సవాలు

విశాలాంధ్ర -పమిడి ముక్కల: మండలం లోని కూడేరు గ్రామం లో వేంచేసిన శ్రీ ఆదిలక్ష్మీ కామేశ్వరి అమ్మవారి ఉత్సవాలు మంగళవారం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య, మంగళ వాయిద్యాలు నడుమ అంగరంగ వైభవంగా ప్రారంభమైనాయి. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలు తొలిరోజు విఘ్నేశ్వర పూజ, గోపూజ, మాతంగి పూజ అనంతరం ఊరేగింపుగా తరలి వెళ్లి ఐనపూరు కృష్ణా నదిలో మృత్తికా స్నానాలు చేసి అమ్మ వారి ఉత్సవమూర్తులకు పూజలు నిర్వహించారు. దేవాల య ప్రాంగణంలో అఖండ దీపారాధన, అమ్మవారి మూలవిరాట్టుకు స్నపన, 108 కళాశాలతోఅభిషేకం, అలంకారం నిర్వహించారు. రెండు రాష్ట్రాలలో స్థిరపడిన కావూరి వంశీయులు తరలివచ్చారు.

అందుబాటులోకి ఆధునిక సేవ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట ప్రాంతీయ వైద్యశాలలో ఆధునిక సేవ అందుబాటులోకి వచ్చిందని ఆసుపత్రి వైద్యాధికారులు తెలిపారు. గుండెపోటుకు గురైన సందర్భంలో కొన్ని గంటలపాటు ప్రాణహానిని నిలువరించే ఔషధాలను ప్రభుత్వం ఆసుపత్రికి అంద జేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ మందుల్లో సుమారు రూ.45వేలు ధర ఉండే టెనెక్టప్లేజ్ ఇంజక్షన్ సైతం ఉచితంగా పేదలకు అందించనున్నట్లు వివరించారు.

పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే విజయ డైరీ లక్ష్యం

విశాలాంధ్ర - మోపిదేవి: పాల ఉత్పత్తిదా రులు, పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా 60 సంవత్సరాలుగా విజయ డైరీ పని చేస్తుందని రావివారిపాలెం పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు రావి లక్ష్మణరావు తెలిపారు. విజయడైరీ వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం రావివారిపాలెంలోని పాల ఉత్పత్తిదారుల సంఘం వద్ద కేక్ కట్ చేసి పాల ఉత్పత్తిదారులను ఘనంగా సత్కరించారు. రావివారిపాలెం పాల ఉత్పత్తిదారుల సంఘం స్థాపించిన నాటి నుంచి నేటి వరకు పని చేసిన అధ్యక్షులను పాల ఉత్పత్తిదారులను సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. సంఘ ప్రప్రథమ అధ్యక్షులు రావి వెంకటే శ్వరరావు, కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం సంఘం అధ్యక్షులు రావి లక్ష్మణరావు ఆధ్వర్యంలో పాల ఉత్పత్తిదారులచే అధ్యక్షులుగా పని చేసిన వారిని, అధికంగా పాలు ఉత్పత్తి చేసిన రైతులను శాలువాలతో సత్కరించి మిఠాయిలు పంచారు. విజయ డైరీ మోపిదేవి ఏరియా సూపర్వైజర్ మోర్ల వరప్రసాద్, గవిని శివరామకృష్ణ, రావి రామనాథ బాబు, బండి శ్రీను. రావి ప్రభు, ప్రసాద్. వేమ లపల్లి పిచ్చేశ్వరరావు, అయ్యంకి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మెయిన్స్‌లో చైతన్య విద్యార్థిని ప్రభంజనం

విశాలాంధ్ర-నందిగామ : జేఈఈ మెయిన్స్ 2025లో ప్రభంజనం సృష్టించిన నందిగామ చైతన్య ఏసీ క్యాంపస్ విద్యార్థిని వి.హాసిని నీ పలువురు అభినందిస్తున్నారు మంగళవారం సాయంత్రం విడుదలైన జేఈఈ మెయిన్స్ 2025 సెషన్ వన్ లో నందిగామ చైతన్య ఏసీ క్యాంపస్ నందు విద్యను అభ్యసిస్తున్న కంచికచర్ల కు చెందిన వి హాసిని 99.60 శాతం పైగా ర్యాంకు సాధించి విజయదుందుభి మోగించారని,ఆమెను కాలేజ్ ప్రిన్సిపాల్ అమరనేని కార్తీక్ ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నందిగామ డివిజన్‌నే కాదు ఎక్కడైనా మేమే నెంబర్ వన్ స్థానంలో ఉన్నామని చెప్పటానికి ఇదొక నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థిని హాసిని మాట్లాడుతూ చైతన్య ఏసీ క్యాంపస్ ద్వారానే ఈ ర్యాంకు సాధించాలని ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయులకు మరియు ప్రిన్సిపల్ అమరనేనీ కార్తీక్ కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..

మెయిన్స్‌లో శ్రీ చైతన్య విజయకేతనం

విశాలాంధ్ర-విజయ వాడ: అలిండియా జెఈఈ మెయిన్ ఫలితాల్లో శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. మంగళవారం ఎన్టీఏ విడుదల చేసిన ఫలితాల్లో శ్రీ చైతన్య కళాశాల విజయవాడకు చెందిన పి ప్రణయా సాయి ముఖేష్, పి హేమ సాయి కార్తీక్ ఇద్దరు విద్యార్థులు అత్యధికంగా 99.99 శాతం మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా కళాశాల ఏజీయం మద్దినేని మురళీకృష్ణ విద్యార్థులను అభినందించి వివరాలను వెల్లడించారు. ఈ ఫలితాల్లో భాగంగా 25 మంది విద్యార్థులు 99.98 సాధించగా, 47మంది 99.97, 54 మంది 99.96, 77మంది 99.95 శాతం స్కోర్స్ సాధించారని తెలిపారు. ఈ అత్యుత్తమ ఫలితాలకు తమ కళాశాల నిర్వహిస్తున్న వివిధ స్థాయి విద్యాబోధన ప్రణాళికలతోనే సాధ్యమైందని తెలిపారు. విద్యార్థులను కళాశాల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపక బృందం, డీన్స్, తల్లిదండ్రులు అభినందించారు.

పార్కు సిబ్బందికి దుస్తులు, కొబ్బరి నూనె, చెప్పులు అందించాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్: విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న పార్కు సిబ్బందికి ఆప్కాస్ వర్కర్లకు ఇస్తున్నట్లుగా బట్టలు, కొబ్బరి నూనె, చెప్పులు ఇవ్వాలని మినిస్టీరియల్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ ధ్యాన్‌చంద్రను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు ఎస్వివిఎస్ చలం, దారా రాంబాబు, యూనియన్ నాయకులు బుద్దె రాజా మాట్లాడుతూ నగర వ్యాప్తంగా ఉన్న పార్కుల్లో సుమారు 300 మంది సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. ప్రతి సంవత్సరం ఆప్కాస్ వర్కర్లకు ఇస్తున్న విధంగా పార్కుల్లో పనిచేస్తున్న సిబ్బందికి కూడా రెండు జతల బట్టలు, కొబ్బరి నూనె, చెప్పులు ఇవ్వాలని కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం 15 వేల రూపాయల వేతనం చెల్లిస్తున్నా అందులోనే ఈఎస్ఐ, పిఎఫ్ మినహాయించటంతో పాటు రవాణా చార్జీలు పోనూ మిగిలిన మొత్తం కుటుంబ జీవనానికి ఏమాత్రం సరిపోక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీసం రూ.26వేలు జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే వీరందరినీ పర్మనెంట్ చేసి వారి కుటుంబాలను ఆదుకోవటంతో పాటు పనులకు వచ్చేందుకు, వెళ్లేందుకు రవాణా చార్జీలు ఇవ్వాలని కోరారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తుపాకుల ప్రతాప్, విజయ్, టి.ఉమా, డాంగే, కృష్ణవేణి, సీత, జి.రమణ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో శ్రీనివాస గ్రావిటీ విద్యార్థులకు ర్యాంకులు

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో విజయవాడలోని శ్రీ శ్రీనివాస గ్రావిటీ విద్యాసంస్థల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని శ్రీ శ్రీనివాస గ్రావిటీ కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా మొగల్రాజపురంలోని కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జేఈఈ మెయిన్స్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ పరుచూరి శ్రీనివాసరావు, డైరెక్టర్ డాక్టర్ పరుచూరి నీలిమ మాట్లాడుతూ, తమ విద్యార్థులు ఎస్.లిఖిత్ చంద్ర 99.05, డి.కౌశిక్ 99.20 అత్యధిక పర్సం టైల్ సాధించారని పేర్కొన్నారు. అదేవిధంగా 95 పర్సంటైల్ పైన 8మంది, 90 పర్సంటైల్ పైన 34 మంది విద్యార్థులు ఫలితాలు సాధించారని తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం ఐఐటీ, జేఈఈ మెయిన్స్‌లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఫలితాలు సాధించేందుకు సహకరించిన అధ్యాపకులు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సహ విద్యార్థులు అభినందించారు.

వేణుగోపాలుని కళ్యాణ వేడుకలు

విశాలాంధ్ర-కూచి పూడి : వంశీకవి క్షేత్రయ్య ఆరాధ్య దైవమైనమొ(ము)వ్వ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా కన్నుల పండుగగా మంగళవారం రాత్రిజరిగాయి. నిత్య హోమం, బలిహరణ అనంతరంసమస్త దోషపరిహారార్థం హనుమత్ సుదర్శన నరసింహ హోమాలనుఋత్వికులునిర్వహించారు. అనంతరం దేవాలయం సమీపంలో ఉత్సవ మూర్తుల సమక్షంలో ఎదుర్కోలు వైభవం చతురోక్త సంవాదాల నడుమ ఇరు వర్గాలునిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణ వేడుకలను పండితుల మంత్రాల నడుమ మంగళ వాయిద్యాల హోరులో కొనసాగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి ఎస్ వి సుబ్బారావు పర్యవేక్షణలో అర్చక స్వాములుదీవి సీతారామ హనుమాన్, దివి వంశీ మోహన్ సహకారంతో వేద పండితులు త్రయాహ్నిక దీక్షతో నిర్వహించారు.

స.హ.చట్టంపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర- కంచికచర్ల: రైతులందరూ సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని నందిగామ సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ ఐ.కె. శ్రీనివాస్ సూచించారు.కంచికచర్ల రైతు సేవా కేంద్రంలో వ్యవసాయశాఖ అధికారులు మంగళవారం సమాచార హక్కు చట్టం 2005 మండల స్థాయి అవగాహనా సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నందిగామ సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్, కంచికచర్ల మండల వ్యవసాయ అధికారి కె.విజయ్ కుమార్ పాల్గొని రైతులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు.సహాయ వ్యవసాయ సంచాలకులు(రె) డాక్టర్ ఐ. కె శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి రైతు సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండటంవల్ల తమకు కావలసిన సమాచారమును కోరవచ్చు.పౌరులు తమకు కావలసి న సమాచారమును అర్జీ రూపంలో కోరవచ్చని, అర్జీని ప్రతి శాఖలో ఉండే పౌరసమాచార అధికారి వారికి యిచ్చినట్లయితే సమాచారాన్ని 30 రోజుల్లోపు పొందవచ్చని, అలా పొందలేకపోయినచో అధీకృత సమాచార అధికారి ద్వారా మరల సమాచారమును కోరవచ్చన్నారు. ఈ చట్టం ద్వారా దేశసార్వ భౌమ త్వాని కి భంగం కలగని సమాచారం మాత్రమే పొందటానికి వీలు ఉందన్నారు.దేశ రక్షణకి సంబంధించిన, వ్యక్తిగత సమాచారం పొందలేమని తెలిపారు. వి.ఎ.ఎ లు హనీఫ్, శ్రీనివాస రైతులు పాల్గొన్నారు.

శక్తి సామర్థ్య బలోపేతానికి ఈఈఎస్ఎల్ అంతర్జాతీయ భాగస్వామ్యం

విశాలాంధ్ర-విజయవాడ: అధికార మంత్రిత్వ శాఖ కింద ప్రభుత్వ రంగ సంస్థల జాయింట్ వెంచర్ అయిన ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ 15 వ ఫౌండేషన్ గుర్తించడానికి వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఇంధన పరివర్తనపై తన నిబద్ధతను బలోపేతం చేసింది. సంస్థ మెమోరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ , ప్రముఖ అంతర్జాతీయ, భారతీయ సంస్థలతో రూ .500 కోట్ల విలువైన ఒప్పందాలపై సంతకం చేసింది. వినూత్న ఇంధన సామర్థ్య పరిష్కారాలు సహకార వృద్ధికి మార్గం సుగమం చేసింది. ఇండోనేషియా-మలేషియా-థాయిలాండ్ గ్రోత్ ట్రయాంగిల్, జాయింట్ బిజినెస్ కౌన్సిల్ , గ్రీన్ గ్రోత్ ఆసియా ఫౌండేషన్, ఐఐటి హైదరాబాద్‌తో ఈ ఈ ఎస్ ఎల్ అధికారిక భాగస్వామ్యం చేసుకుంది. అదనంగా, హిమాచల్ ప్రదేశ్, హార్టికల్చర్ విభాగం క్రింద హెచ్ పీ నర్సరీ మేనేజ్‌మెంట్ సొసైటీతో సౌర విద్యుత్ మైక్రో కోల్డ్ స్టోరేజ్ సొల్యూషన్ ను అమలు చేయడానికి ఈ ఈఎస్ఎల్ ఒప్పందాలు కుదుర్చుకుంది.

సామాజిక హితం కోసమే దివ్యజ్ఞాన సమాజం

విశాలాంధ్ర టౌన్-మచిలీపట్నం : నైతిక విలువలు దిగజారిపోతున్న నేటి సమాజంలో సమాజ హితం కోసం మనుష్యుల్లో మార్పులు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆల్కాట్ దివ్యజ్ఞాన సమాజం జాతీయ ఉపన్యాసకు రాలు మాదలిక లక్ష్మీ అన్నారు. స్థానిక బైపాస్‌రోడ్డు లోని కృష్ణవేణి ఐటిఐ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాండలిక లక్ష్మీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దివ్యజ్ఞాన సమాజం అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో ముఖ్యంగా విద్యాసంస్థల్లో దివ్యజ్ఞాన సమాజం ద్వారా విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచడానికి పలు కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాండలిక లక్ష్మీ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ స్వార్థంతో పెరగడం వలన సమాజం సంకుచితంగా మారిపోతుందని, ప్రతి ఒక్కరూ త్యాగం చేసే అలవాటు చేసుకోవాలని, అది బాల్యం నుంచే పెంపొందించాలని అన్నారు. మానవుడు అజ్ఞానం నుండి బయటకు రావాలని మానవ జీవితంలో జ్ఞానపూర్వకంగానే బతకాలని ఆమె అన్నారు. నేటి సమాజంలో ఎక్కువ మంది సంచలనాల కోసం పరుగు తీస్తున్నారని అది మంచిది కాదని ఆధ్యాత్మిక భారతదేశ దిక్సూచి అని, ఎందరో మేధావులను ఋషులను ధర్మచింతనతో అందించిన భరతభూమిలో పుట్టడం అదృష్టంగా భావించాలని అన్నారు. జిడ్డు కృష్ణమూర్తి రమణ మహర్షి రచనలను పాఠ్యాంశాలుగా యువతకు అందించవలసిన భాధ్యత అందరిపైన ఉందన్నారు. మచిలీపట్నం ఆల్కాట్ దివ్యజ్ఞాన సమాజం అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షులు ప్రముఖ ఆడిటర్ సి. శేషా చార్యులు, కార్యదర్శి కొత్తగుండు రమేష్, జాతీయ ఉపన్యాసకులు సవరం వెంకటేశ్వరరావు, కోశాధికారి ఎం. సత్యనారాయణ, దివ్యజ్ఞాన సమాజం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, విజయవాడ

LP.NO.19 OF 2020

Between :

కుదరవల్లి సుబ్రహ్మణ్యేశ్వర రావు మరియు ఇతరులు - వాది

And

ముప్పవరపు హేమంత్ కుమార్ మరియు ఇతరులు - ప్రతివాది

ముప్పవరపు హేమంత్ కుమార్, తండ్రి: లేటు చౌదరి, వయసు: 68 సం.లు, డోర్ నెం.11-140, కొత్త డోర్ నెం. 11-219. కె. శంకర రావు వీధి, బందరు రోడ్డు, సిండికేట్ బ్యాంక్, అశోక్ నగర్, విజయవాడ- 07. - 1వ ప్రతివాది

చదలవాద ప్రదీప్ రాకూర్, భర్త: చదలవాద జయ కృష్ణ, వయసు: 44 సం.లు, డోర్ నెం: **2-L.H, 2103,** లాంకో హిల్స్, మణికొండ, గచ్చిబౌలి, కె.వి రంగారెడ్డి జిల్లా, తెలంగాణ. - 2వ ప్రతివాది

చదలవాద జయకృష్ణ, తండ్రి: కోటేశ్వర రావు, వయసు: 50 సం.లు, డోర్ నెం. **2-L. H. 2103,** లాంకో హిల్స్, మణికొండ, గచ్చిబౌలి, కె.వి.రంగా రెడ్డి జిల్లా, తెలంగాణ. - 3వ ప్రతివాది

ధూళిపాళ్ళ శ్రీకాంత్ (GPA Holder), తండ్రి: లేటు రామచంద్ర కోటేశ్వరరావు. వయసు: 47 సం.లు, డోర్ నెం.-32-16-3. రావిచెట్టు సెంటర్, మొగల్రాజపురం విజయవాడ -10. - 4వ ప్రతివాది

మీరు పై దావాలో ప్రతివాది అయి ఉన్నారు. పై దావా మీ హాజరు కొరకై **20-02-2025వ తేదిన వాయిదా అయి ఉన్నది. ది.20-2-2025న** మీరు స్వయముగా కానీ లేదా న్యాయవాది గారి ద్వారా కానీ **ఉదయం 10 గంటల 30 నిమిషములకు** మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు, విజయవాడ నందు హాజరు కావలయును. లేని యెడల, పై పిటిషన్ మీ పరోక్షములో తీర్మానం చేయబడును. ఈ నోటీసు మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు, విజయవాడ వారి ఉత్తర్వుల ప్రకారం జారీ చేయబడినది.

వాయిదా తేది : 20-02-2025

కోర్టువారి ఉత్తర్వుల మేరకు

సుంకర రాజేంద్రప్రసాద్, న్యాయవాది, విజయవాడ.

విజయవాడ, తేది : 11-02-2025.

తొలిగించిన అక్రమ నిర్మాణం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ నగరపాలక సంస్థ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అనధికారికంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణంపై ఖచ్చితమైన ఆధారాలతో ప్రచురించిన కథనానికి స్పందన లభించింది. దీంతో నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకున్నారు. పటమటలంకలోని ఓ భవన యజమాని నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి స్టిల్ట్, మూడంతులకు ప్లాన్ తీసుకుని దానిపై అనధికారికంగా మరో రెండు ఫ్లోర్లు నిర్మించారు. దీంతో వీఎంసీ ఆదాయానికి భారీగా నష్టం వాటిల్లింది. దీని వివరాలను వెలికితీసి విశాలాంధ్రలో కథనాన్ని ప్రచురించటంతో ఒక్క సారిగా ఉలిక్కిపడిన టౌన్‌ప్లానింగ్ అధికారులు స్పందించి అనుమతులు లేని రెండు అదనపు ఫ్లోర్లను తొలిగించారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వ్యర్థాల సేకరణలో ఏలాంటి జాప్యం ఉండరాదు: కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో ప్రతి రోజూ ఉత్పత్తి అవుతున్న వ్యర్థాల సేకరణలో ఎటువంటి జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. కమిషనర్ పర్యటనలో భాగంగా మంగళవారం శిఖామణి సెంటర్, బావడపేట, ఉడ్‌పేట, గుణదల ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు వ్యర్థాలను కచ్చితంగా సేకరించాలని, రోడ్లపై వ్యర్థాలను ట్రాక్టర్లలో గార్బేజ్ ట్రాన్స్‌పర్‌స్టేషన్లకు తరలిస్తూ పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి లోపం ఉండరాదని ఆదేశించారు. నగరంలో ఉన్న అన్ని మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. మరుగుదొడ్లలో నీటి సరఫరా, బకెట్లు తదితర సౌకర్యాల కల్పనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అంగరంగ వైభవంగా జరుగుతున్న గుణదల మేరీమాత ఉత్సవాలకు వీఎంసీ కల్పిస్తున్న సౌకర్యాల్లో ఏ లోపం లేకుండా చూడాలని, యాత్రికులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ పర్యటనలో సీపీ జీజీఎస్‌వీ. ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు, ఎస్‌ఈ సత్యకుమారి, ఈఈలు సామ్రాజ్యం, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్‌లో ఆకస్మిక తనిఖీ

భోజన సమయంలో అన్నా క్యాంటీన్‌ను నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్థానిక గాంధీజీ మహిళా కళాశాల వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి క్యాంటీన్‌కు వచ్చిన ప్రజలతో కొద్దిసేపు ముచ్చటించారు. భోజనంలో నాణ్యత ఎలా ఉంది, సమయానికి భోజనం పెడుతున్నారా, తాగు నీరు, వాడుక నీటి సౌకర్యాలు, పరిశుభ్రత తదితర విషయాలపై ఆరా తీశారు. అన్న క్యాంటీన్‌లో ఉన్న మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని, ఏమైనా మరమ్మతులుంటే తక్షణమే చేయించాలని అధికారులను ఆదేశించారు.

మొవ్వ విద్యాసంస్థల్లో ఆలపాటి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-కూచిపూడి: ఈనెల 27న జరగనున్న కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉమ్మడి (కూటమి) అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ మంగళ వారం పామర్రు నియోజక వర్గంలోని మొవ్వ విద్యాసంస్థలలో ప్రచారం నిర్వహించారు. ఆయన పీఎం శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్, క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల, వివిఆర్ ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాలలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న పాల్గొన్న పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ ఆలపాటికి మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేసి అఖండ మెజార్టీతోగెలిపించి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఆయా విద్యాసంస్థల ఉపాధ్యాయ అధ్యాపక సభ్యులతోపాటు జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తాడిశెట్టి నరేష్, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు ఎన్ విజయకుమార్,అబ్బర్వర్ గుండు శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వర రావు, స్థానిక నాయకులు తాతినేని పూర్ణచంద్రరావు, మండవ (బుజ్జి) కోటేశ్వరరావు, శీలం బాబూరావు, చలసాని అశోక్ కుమార్, వెంపటి గోపాలకృష్ణ, మండవ వెంకటేశ్వర రావు, గుత్తికొండ పద్మ పాల్గొన్నారు.

హీరో విష్వక్ సేన్ సందడి

విశాలాంధ్ర-అవనిగడ్డ: ప్రముఖ యువ సినీ హీరో విష్వక్ సేన్ అవనిగడ్డలో సందడి చేశారు. ఈ నెల 14వ తేదీ తాను హీరోగా నటించిన లైలా సినిమా విడుదల సందర్భంగా ప్రమోషన్ కోసం అవనిగడ్డ వచ్చిన విష్వక్ సేన్ ఎస్.వీ.ఎల్ క్రాంతి కళాశాలలో మంగళవారం సందడి చేశారు. ఆయనకు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఎస్.వీ.ఎల్ క్రాంతి విద్యాసంస్థల చైర్మన్ దుట్టా ఉమా మహేశ్వరరావు ఘన స్వాగతం పలికారు. హీరో విష్వక్ సేన్ రాక సందర్భంగా విద్యార్థులు బాణాసంచాతో స్వాగతం పలికారు.విద్యార్థినీ విద్యార్థులు భారీ కేరింతలు కొడుతూ ఆయనకు ఘన స్వాగతం పలికారు. లైలా చిత్రాన్ని ఆదరించాలని విష్వక్ సేన్ కోరారు. ఆయన వెంట మచిలీపట్టణం ఎంపీ వల్లభనేని బాలశౌరి తనయుడు వల్లభనేని అనుదీప్, మచిలీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ తనయుడు బండి విజయ్ ఉన్నారు.

లక్ష్మణరావుకు మద్దతుగా ప్రజా సంఘాలు విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-గంపలగూడెం: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్ లక్ష్మణ రావును గెలిపించా లంటూ ప్రజా సంఘా లు గంపలగూడెం, లింగాల ఆర్లపాడు, గొల్లపూడి ఊటుకూరు , పెనుగోలను, సత్యాలపాడు తదితర గ్రామాల్లో ఉద్యోగుల్ని, గ్రాడ్యుయేట్స్ ని, నిరుద్యోగుల్ని ,ఉపాధ్యాయులని కలిసి లక్ష్మణ రావు మొదటి ప్రాధాన్యత ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ల నుంచి మంచి స్పందన వచ్చిందని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మద్ది రెడ్డి వెంకట రెడ్డి తెలిపారు. కే.ఎస్.లక్ష్మణరావు 18 సంవత్సరాల కాలంలో శాసనమండలిలో మన ప్రాంతానికి సంబంధించిన కట్లేలేరు బ్రిడ్జి గురించి గానీ, పెను గోలను మిర్చి రైతుల నష్ట పరిహారం కోసంకృషి చేసినట్టు ఆయన వివరించారు. నిత్యం ప్రజల లో ఉండే మనిషి లక్ష్మణరావుని గెలిపించాలని గ్రాడ్యుయేట్లను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకట రెడ్డి , కౌలు రైతు సంఘం నాయకులు సీతారామి రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు జనార్దనా చారి తదితరులు పాల్గొన్నారు.

23న మార్క్సిజం అభిమానుల సదస్సు

విశాలాంధ్ర-విజయవాడ: భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమం వందేళ్ళు అవుతున్న సందర్భంగా కమ్యూనిస్టు ఉద్యమం పురోగమనం ఆవశ్యకత, అవకాశాలు అవరోధాలు అంశం పై ఈ నెల 23 నగరంలోని సివిల్ కోర్టుల సమీపంలో ఉన్న బుక్ ఫెస్టివల్ సొసైటీ గ్రంథాలయం హాల్ నందు మార్క్సిస్టు అభిమానుల సదస్సు జరుగనుంది. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ సమావేశం మంగళవారం స్థానిక టిక్కెల్ రోడ్ లోని సహకార భూమి పత్రిక కార్యాలయం నందు జరిగింది. కమిటీ అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది వై కె అధ్యక్షత వహించి మాట్లాడుతూ వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమం, ఎదుర్కొంటున్న సవాళ్లు, చీలికలు, పాలక ప్రభుత్వాల వైఖరి తదితర అంశాలపై వివరిస్తూ ఈ నెల 23న జరుగనున్న సదస్సులో దేశంలో ఉన్న సిపిఐ, సిపిఎం, ఎంఎల్ పార్టీలతో కూడిన16 వామపక్ష పార్టీల రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకులు హాజరై ఆయా పార్టీల వైఖరి ద్వారా చర్చలు ప్రసంగాలు జరుగుతాయని అన్నారు. ప్రశ్నించే మేధావులు, జర్నలిస్టులను అర్బన్ నక్సలైట్ లు అంటూ నిర్బంధం అక్రమ కేసులు పెడుతూ ఉన్నారని అన్నారు. భారత్ బచావో అధ్యక్షులు చిగురుపాటి భాస్కరరావు మాట్లాడుతూ కమ్యూనిస్టులు మధ్య ఉన్న చీలికలు ఆసరాగా చేసుకుని ఫాసిస్టు శక్తులు ఉన్మాదులు రాజ్యమేలుతూ ఉన్నారని ఈ నేపథ్యంలో కమ్యూనిస్టు శక్తుల పునరేకీకరణ అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. సమావేశంలో విశ్రాంత అధ్యాపకులు నూర్ బాషా, ఎన్ లక్ష్మణరావు, న్యాయవాది పిచ్చుక శ్రీనివాస్, అభ్యుదయ వాది మోతుకూరి అరుణ కుమార్, బండ్ల శ్రీనివాస్, సాదు మాల్యాద్రి, సైకం రాజశేఖర్ లు పాల్గొన్నారు

వాలీబాల్ విజేతగా విజయా అకాడమీ బాలికలు

విశాలాంధ్ర - చల్లపల్లి: 68వ గ్రిగ్ మెమోరియల్ బాలికల జూనియర్ వాలీ బాల్ పోటీలలో చల్లపల్లి విజయా అకాడమీ బాలికలు జిల్లాస్థాయి విజేతలుగా నిలిచారు. పెదముత్తేవి ఓరియంటల్ స్కూల్ జట్టుపై ఫైనల్ ఆడిన విజయా అకాడమీ బాలికల జట్టు ప్రథమ స్థానంలో నిలిచి ట్రోఫీ కైవసం చేసుకున్నారు. కెప్టెన్ యడ్ల కోమల శ్రీహాసిని, నల్లూరి లేఖన, మురాల దీక్షిత, శామీరపేట జ్యోత్స్నశ్రీ, పాతూరి కుసుమాంజలి, నందియాల మేరీ గ్రేస్, దుట్టా రేష్మశ్రీ, కామరాజుగడ్డ అక్షయలు అద్భుతంగా ఆడి విజేతలుగా నిలిచారు. జిల్లా స్థాయిలో విజేతగా నిలిచిన విద్యార్థినిలను, శిక్షణ ఇచ్చిన పీఈటీ పి.అర్జునరావులను చైర్మన్ గొర్రెపాటి రంగనాథ బాబు, కరస్పాండెంట్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు అభినందించారు.

ఊరూరా విజయ వజ్రోత్సవాలు

విశాలాంధ్ర - చల్లపల్లి: కృష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో విజయ వజ్రోత్సవాలు చల్లపల్లి మండలంలో ఊరూరా ఘనంగా జరిగాయి. చల్లపల్లి, యార్లగడ్డ, నిమ్మగడ్డ, నూకలవారిపాలెం, లక్ష్మీపురం, మేకావారిపాలెం, నిమ్మగడ్డ, నాదెళ్లవారిపాలెం, రామానగరం, పుచ్చగడ్డ తదితర గ్రామాల్లోని పాలకేంద్రాల్లో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పాలసొసైటీల పరిధిలో అత్యధికంగా పాలుపోసే పశుపోషకులకు ప్రోత్సాహక బహుమతులను అందజేసి సన్మానించుకున్నారు. 60 ఏళ్ల మిల్క్ యూనియన్ ప్రస్థానాన్ని గుర్తుచేసుకుని సంబరాలు చేసుకున్నారు. సూపర్వైజర్ తమ్మన సురేష్‌కుమార్, సొసైటీల అధ్యక్షులు బెల్లంకొండ లక్ష్మి, బొబ్బా వెంకటేశ్వరరావు, చలమలశెట్టి వీరయ్య, పిల్లి లక్ష్మణరావు, మల్లుపెద్ది బోసు, మేకా వెంకట నరసింహారావు, మాలెంపాటి కోటేశ్వరరావు, వడ్లమూడి గోపీచంద్, తోట సుబ్బారావు, డొక్కు నాగార్జున తదితరులున్నారు.

రూ.20 కోట్ల విలువైన పంచాయతీ స్థలం ఆక్రమణ

సర్పంచ్ సీతయ్య

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీ నగర్) : విజయవాడ రూరల్ మండలం అంబాపురం పంచాయ తీలోని ఎఫ్‌సిఐ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ కాలనీలో రూ. 20కోట్ల విలువైన పంచాయతీ స్థలం ఆక్రమణకు గురైందని గ్రామ సర్పంచ్ గండి కోట సీతయ్య తెలి పారు. మంగళ వారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో గ్రామ అభివృద్ధి కమిటీ పెద్దలు, విజయవాడ రూరల్ మండలం టిడిపి నాయకులతో ఆయన మాట్లాడుతూ లే అవుట్ లో కామన్ స్థలంగా వదిలిన 2,226 గజాల పంచాయతీ స్థలాన్ని రిటైర్డ్ అధికారి పి. జకరయ్య అనే వ్యక్తి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని చెప్పారు. అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకున్నారని గ్రామ సర్పంచిగా అదేమని ప్రశ్నించిన తనపై పోలీసులను ఉపయోగించి జకరయ్య ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించారని చెప్పారు. ఈ స్థలం విషయంలో స్థలాన్ని ఆక్రమించుకున్న రిటైర్డ్ అధికారికి మద్దతుగా నగరానికి చెందిన ఓ పోలీసు ఉన్నతాధికారి తనను బెదిరించారని వాపోయారు. వాస్తవానికి అది పంచాయితీ కి సంబంధించిన స్థలమని చెప్పారు. ఆ స్థలంలో తాగునీటి ట్యాంక్ నిర్మాణానికి గతంలోనే పంచాయతీ తీర్మానం కూడా చేసిందని అయినా యథేచ్ఛగా కబ్జా చేశారని, ప్రజల పక్షాన నిలబడాల్సిన పోలీసు శాఖ ఉన్నతాధికారులు అక్రమ కేసులు పెట్టి, బెదిరింపులకు దిగటం అన్యాయం అన్నారు.నాలుగు దశాబ్దాల కిందట ఎఫ్‌సిఐ ఉద్యోగులు అంబాపురం పంచాయతీ పరిధిలో స్థలం కొనుగోలు చేసుకుని అప్పటి ఉడా అనుమతితో లే అవుట్ ఏర్పాటు చేశారని చెప్పారు.ఉడా నిబంధనల ప్రకారం సుమారు 5,000 గజాలను సామాజిక అవసరాల కోసం అంబాపురం పంచాయతీకి అప్పగించారని తెలిపారు. ఈ స్థలంలోని కొంత భాగంలో పార్కు ఏర్పాటు చేశారని, మరికొంత స్థలాన్ని గతంలో కొందరు కబ్జా చేయగా, హైకోర్టు ఆదేశాల మేరకు వారంతా ఖాళీ చేశారని వివరించారు. ఇప్పుడు మళ్లీ పుల్లా జకరయ్య అనే వ్యక్తి కొంతమంది పలుకుబడి నేతలతో కలసి కబ్జాకు పాల్పడ్డారని చెప్పారు. వాటర్ ట్యాంక్ నిర్మించాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి వాటర్ ట్యాంక్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని చెప్పారు. దీని పై న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎస్ఎస్ నాయక్, కమిటీ నాయకులు వసంత్, చల్లగాని సునీల్, భాస్కరరావు, మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తిని రక్షించాలని అన్నారు. గ్రామస్తులకు మద్దతుగా టిడిపి కృష్ణా జిల్లా నాయకులు గుజ్జర్లపల్లి బాబూరావు, జి నరసయ్య, కోనేరు సందీప్ తదితరులు మాట్లాడారు. విలేకరుల సమావేశం అనంతరం గ్రామస్తులంతా కలిసి నగర పోలీస్ కమిషనర్ కు, విజయవాడ రూరల్ మండలం తహసిల్దార్ కు గ్రామ పంచాయతీకి చెందిన స్థలాన్ని కబ్జా కాకుండా రక్షించాలని వినతి పత్రాలు అందజేశారు